ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి 110527

ఉదయం ★ ★

Regd. A-309.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–00
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–25

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ బీడీ బీడీలు
ము ఖ్యమైన రైల్వే స్టేషన్ కొట్లలోను దొరుకును
GOVERNOR BEEDI FACTORY. MADRAS-12
Distributors: S. K. పాషా
1854 సుభాష్ రోడ్ సికిందరాబాద్ A.P

సంపుటి: 3 సంచిక 120 * సికిందరాబాద్ 2-2-1963 శనివారం * 6 పేజీలు 7 నయా పైసలు

'శిశువుల ఆరోగ్యమే జాతిభవిష్యత్తుకు పునాది'

కేంద్ర ఆరోగ్య మంత్రి అభిభాషణ

నగరంలో అఖిల భారత శిశు వైద్య నిపుణుల మహాసభ ప్రారంభం

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 1

రేపటి పౌరులైన నేటి బాలల ఆరోగ్యపరిరక్షణకు కృషిచేయడం ద్వారా భవిష్యత్తులో మన జాతి ఆరోగ్యానికి దృఢవంతమైన ప్రాతిపదిక వేర్పరచాలని కేంద్రఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ నేడిక్కడ అభిభాషించారు.

అఖిలభారత శిశువైద్య నిపుణుల మహాసభను ప్రారంభిస్తూ శిశువుల ఆరోగ్యాన్ని పెంపొందించే నిమిత్తం సమగ్రమైన చర్యలు గైకొనవలసిన అవసరం నేడు మన జాతి ఆరోగ్యపరిస్థితి - ఇదెంత దుర్భరంగా ఉన్నదో ఇటీవలసైనిక పరీక్షీకరణలో వ్యక్తమైనది- మెరుగు పరచవలసిన దని డాక్టర్ సుశీలానయ్యర్ అన్నారు.

సైనిక పరీక్షీకరణలో ఆరోగ్య కారణాలవల్ల నిరాకరింపబడిన వారి సంఖ్య అత్యాధికమని ఆమె పేర్కొన్నారు. "ఈ పరిస్థితి మెరుగుపరచక తప్పదు. మనదేశంలోని శిశువుల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి అందరూ పరిశ్రమించడం అవసరం. వ్యాధుల నివారణలోను చికిత్సలోను శిశువైద్య నిపుణులు ప్రధానపాత్ర నిర్వహించవలసి ఉన్నది" అని ఆమె అన్నారు.

నాలుగురోజులపాటు జరిగే ఈమహాసభలో దేశంలో వివిధప్రాంతాలకు చెందిన ప్రతినిధులు, యూరపియన్ దేశాల నిపుణులు, ప్రపంచ ఆరోగ్యసంస్థ ఐక్యరాజ్య అంతర్జాతీయ శిశు సంక్షేమ నిధి ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో కూడా శిశువైద్య సౌకర్యాలను విస్తరించడం అత్యావశ్యకమని అన్నారు. ఈ విషయంలో గురుతర కృషి నెరవేర్చవలసి ఉన్నప్పటికీ దానిని పూర్తిచేయక తప్పదని ఆయన అన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రి ఈ విషయాన్ని సమగ్రంగా వివరించగలరని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఈ మహాసభ జరపనున్న చర్చలు, పరిశీలనలవల్ల మన దేశంలో శిశు సంక్షేమ కార్యక్రమాలు నూతనశక్తి జాన్ని పొందగలవని ఆశిస్తున్నట్టు రాష్ట్ర ఆరోగ్యమంత్రి సదస్యులకు స్వాగతం చెబుతూ అన్నారు.

శ్రీమతి సుశీలా నయ్యర్ ప్రసంగం

జాతి ఆరోగ్యాభివృద్ధికై తలపెట్టే పథకాలకై వ్యాధుల నివారణా, సాంఘిక వైద్యం, శిశువైద్యం అత్యంత ప్రధానమైనవని డాక్టర్ సుశీలా నయ్యర్ అన్నారు శిశువైద్యానికి చెందిన వ్యాధుల నివారణ, సాంఘిక కారణాలను వ్యాధిగ్రస్తులైన శిశువుల చికిత్స మొదలు గాలి వాటినన్నిటిని సమన్వయ పరచేందుకు సమగ్రచర్యలు గైకొనవలసి ఉన్నదని ఆమె అన్నారు శిశువులకు వ్యాధి సోకకుండా నివారించడమే వైద్య వృత్తి సాఫల్యానికి కారణమనే విషయం వైద్యవృత్తిలో శిక్షణ పొందే విద్యార్థుల మనస్సులకు హత్తుకొనేట్లు చేయాలనిఆమెఅన్నారు.

నీతి నియమాలేవీ లేని కూర్చురుడైన శత్రువును నేడు మనం ఎదుర్కొంటున్నామని నిర్ద్వేతుకంగా వారు జరిపిన దురాక్రమణవల్ల రంగంలో మనం విక్షత్వంజేసిన పెక్కు విషయాల ప్రాధాన్యాన్ని నేడు మనం గుర్తించామని వారి సాహచర్యంలోను హిమాల

(మిగతా 6వ పేజీలో)

కామన్వెల్త్, అమెరికా సైనిక నిపుణుల బృందం సభ్యులు గురువారంనాడు న్యూఢిల్లీలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో సమావేశం జరిపినప్పటి దృశ్యం

ఈనెల 10వ తేదీ రాజీ-వ్యతిరేకదినం

దేశవ్యాప్తంగా జరుపవలసిందని పార్టీ శాఖలకు పి. యస్. పి. ఆదేశం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

దురాక్రమణను పూర్తిగా ఖాళీచేసే వరకు చైనాతో సంప్రతింపులు ప్రారంభించరాదనికోరేనిమిత్తం యీ నెల 10వ తేదీ "రాజీ వ్యతిరేకదినం"గా జరపవలసిందని ప్రజా సోషలిస్టుపార్టీ దేశంలోని తన శాఖలన్నిటికి ఆదేశించింది.

ఈవిషయమై జాతియ కార్యవర్గం నిన్న ఆమోదించిన తీర్మానాన్ని నేడు పత్రికలకు విడుదలచేయడం జరిగింది

ఆనాడు సభలు, ప్రదర్శనలుజరిపి, చైనా దురాక్రమణలోని భారతభూభాగం విముక్తికి నిరంతరపోరాటం సాగించాలన్న ప్రజాభిప్రాయాన్ని ఎలుగెత్తి చాటవలసిందిగా పార్టీ శాఖలను తీర్మానంలో కోరారు.

దురాక్రమణదారుని గెంటివేయడానికి ప్రజల మహత్తరకృషిని పటిష్టవంతంచేయడం రాజీ-వ్యతిరేకదినం ఆశయమని తీర్మానంలో పేర్కొన్నారు.

రోమ్ నగరానికి మాక్మిలన్ ఆగమనం

రోమ్, ఫిబ్రవరి 1, (ఎ. పి)

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంపై జరిగిన సంభాషణలు విఫలమయినందున, తిరిగి అనుసరించాల్సిన పద్ధతులను గురించి, ఇటలీ ప్రధాని ఫన్‌ఫానీతో ముఖ్య చర్చలు జరుపే నిమిత్తం బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు రోమ్‌కు వచ్చారు.

మాక్మిలన్‌కు విమానాశ్రయంలో స్వాగత మివ్వడానికి పూర్వం, ఇటలీలోని అమెరికా రాయబారి ఫ్రెడరిక్ రిస్‌హార్ట్ ఫన్‌ఫానీతో సంభాషణలు జరిపారు. వారు ఏ విషయంపై చర్చలు జరిపినది వెల్లడించలేదు.

రోమ్ నగరం మధ్యలోఉన్న ఫన్‌ఫానీ అధికార కార్యాలయం. పిగీ స్యాలెస్‌లో, మాక్మిలన్, ఫన్‌ఫానీలు సంభాషణలను జరుపుతారు.

యూనివర్సిటీలో విద్యార్థుల కొట్లాట

నలుగురికి గాయాలు, ఒకరోజు కాలేజీలను మూసివేస్తూ అధికార్ల ఉత్తర్వు

హైదరాబాదు, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ.)

ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో నేడు రెండువర్గాలకు చెందిన విద్యార్థులమధ్య సంఘర్షణజరిగిన ఫలితంగా నలుగురు గాయపడ్డారు.

జాతియ రక్షణనిధి సహాయార్థం విద్యార్థులు ఏర్పాటుచేసిన నాటకప్రదర్శనానికి టికెట్టులేకుండా చూడటానికి కొంతమంది విద్యార్థులు ప్రయత్నించిన కారణంగా ఈ కొట్లాట జరిగిందని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో యూనివర్సిటీ అధికారులు నలుగురు విద్యార్థులను పన్నెండు చేసి ఈ సంఘటనను గురించి విచారణ జరిపారు.

విశ్వ విద్యాలయ ఆవరణలో ఉన్న ఆర్ట్సు, సైన్సు వెటర్నరీ, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, జాకాలేజీలను రేపు మూసివేయడానికి వారు నిశ్చయించారు.

యూనివర్సిటీ ఆవరణలో పోలీసు కావలా ఏర్పాటు చేశారు.

కర్నల్ భట్టాచార్య హెబియస్ కార్పస్ పిటిషన్ కొట్టివేత

ఢాకా హైకోర్టుతీర్పు

ఢాకా, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

భారత సైనికాధికారి కర్నల్ జి. యల్. భట్టాచార్య పెట్టుకొన్న హెబియస్ కార్పస్ దరఖాస్తును ఢాకా హైకోర్టు స్పెషల్ బెంచి న్యాయమూర్తులు తిరస్కరించారు.

ఉతీర్పువై పాకిస్తాన్ అప్పీలు చేసుకోడానికి సుప్రీం కోర్టుకే ప్రత్యేక అనుమతి కోరవలసిందిగా కోర్టు ఆయనకు సలహా ఇచ్చినది.

భారతదేశ రక్షణకు క్రమశిక్షణ, దృఢతరదీక్ష త్యాగనిరతి

అణ్వస్త్ర ప్రయోగాల పునఃప్రారంభానికి అమెరికాసన్నాహం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 1 (రాయిటర్)

అణ్వస్త్రప్రయోగనిషేధ సమస్యపై రష్యాతో జరగవలసిన చర్చలు నిలిచిపోయినందున కెనడాలో భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించడానికి అమెరికా సన్నాహాలు చేయదలచినదని విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్ అన్నారు.

అంధ్రభూమి, దక్కన్ క్రానికిల్ జాతీయ రక్షణనిధి

వసూలైన విరాళాల మొత్తం రు. 2,07,207-31

కొలంబోలో నెహ్రూ చౌఎన్-లై సమావేశం?

శ్రీమతి సిరిమావో సన్నాహాలు జరుపుతున్నటు వార్తలు

కొలంబో, ఫిబ్రవరి 1

కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా చైనా ఆమోదించిన సూచన ఏదీ ఇంతవరకు కాలేక పోయినప్పటికీ, ఆ ప్రతిపాదనల ప్రాతిపదికపై భారత, చైనా దేశాల ప్రధానులను సమావేశపరచటానికై సన్నద్ధిరంపై ఇక్కడ చర్చ జరుగుతున్నది

ప్రధాన మంత్రులిరువురూ కొలంబోలో సమావేశమై సంభాషణలు జరుపవలసిందిగా తాను వారిని ఆహ్వానించినట్లు సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే శ్రీలంక ప్రతిపక్షపార్టి కార్యవర్గానికి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఉభయ ప్రధానులు ఇక్కడికి వచ్చే అవకాశం వుందని శ్రీమతి సిరిమావో కార్యవర్గానికి తెలిపినట్లు తెలుస్తున్నది.

కొలంబో చర్చలనేకం జరపటంవల్ల, ఆరు తటస్థ రాజ్యాల సమావేశం ఇక్కడే జరగటంమూలాన, శ్రీ నెహ్రూ చౌఎన్-లైలు తమ సంభాషణలు జరపటానికి ఇదే తగిన స్థలం అని ఉభయ ప్రధానులకు చైనా సూచించినట్లు తెలుస్తున్నది.

ఆశాభావంతో తిరిగి వెడుతున్నట్టు డాక్టర్ సుబాండియో ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

ఇండియా, చైనా రెండు కూడా అటువంటి తొలి పరతులు విధించకుండా యిథాతథంగా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించినట్టు కొలంబో రాజ్యాలు త్వరలోనే ప్రకటించగలుగుతాయన్న ఆశాభావంతో ఇండొనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో ఈ దేశంలో తమ నాలుగు రోజుల పర్యటనపూర్తి చేసుకొని రేపు ఉదయం వెళ్ళిపోతున్నారు.

ఈరోజు ఉదయం ప్రధాని నెహ్రూతో మరోసారి సమావేశం జరిపిన అనంతరం విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ డాక్టర్ సుబాండ్రియో తాము బయలేరి వెళ్ళేముందుచైనీస్ ప్రభుత్వంఅందజేసిన అదనపుస్పష్టీకరణలు కొలంబో ప్రతిపాదనలమఇండియాయథాతథంగా ఆమోదించడంలోను, చైనా సూత్రప్రాయంగా ఆమోదించడంలోను ఏమైన వ్యత్యాసం ఉన్నటయితే దానిని తగ్గించడానికి తోడ్పడినదని అన్నారు.

ప్రధాని నెహ్రూతో తమచర్చలలో తన అదనపు స్పష్టీకరణలను ఆయనకు వివరించినట్లు అదే సమయంలో చైనాతో కూడా సంప్రదింపులు సాగిస్తూనే ఉన్నామని సుబాండ్రియో అన్నారు.

చౌఎన్-లైనుండి తాజా సందేశం

డాక్టర్ సుబాండ్రియో నేటి సాయంకాలం ముందు కార్యక్రమమేదీ లేకుండా మరోసారి ఇండొనీషియా రాయబారి నివాసగృహంలో నెహ్రూతో చర్చలు జరిపారు. చైనీస్ ప్రధాని చౌఎన్-లై నుండి తాజా సందేశం అందినమీదట ఈ సమావేశం జరిగినది. చైనీస్ దౌత్యాధికారి ఈరోజుఉదయంఇండొనీషియా రాయబారి కార్యాలయానికి వెళ్లారు. చౌఎన్-లై లేఖను డాక్టర్ సుబాండ్రియోకు అంద జేయడానికి బహుశా ఆయన వెళ్లి ఉంటారని భావిస్తున్నారు

ఇండొనీషియా రాయబారి తమ విదేశాంగ మంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడానికి ప్రధాని నెహ్రూ రాయబార కార్యాలయానికి రాగానే ఈ చర్చలు జరిగాయి.

(మిగతా 6వ పేజీలో)

రెండు విమానాలు ఢీకొని 60 మంది మరణం

అంకారా ఫిబ్రవరి 1 (రాయిటర్) అంకారాలో నేడు రెండు విమానాలు ఢీకొన్న ఫలితంగా సంభవించిన ప్రమాదంలో 60 మంది మరణించారు మరో 50 మందికి గాయాలు తగిలాయి.

చైనా బ్యాంకు చరాస్తి వేలం

బొంబాయి ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

కలకత్తా హైకోర్టు గత నవంబరులో జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం మూసివేయబడిన చైనా బ్యాంకు బొంబాయి శాఖ చరాస్తిని బొంబాయిలోఫిబ్రవరి 5 వ తేదీలో వేలంవేస్తారు.

సిల్‌చార్‌లో రెండు వర్గాల మధ్య కొట్లాట

ముగ్గురిమరణం.

గౌహతి, ఫిబ్రవరి 1 (పి టి ఐ.)

సిల్‌చార్‌లో గత రాత్రి సరస్వతీ విసర్జనోత్సవ సందర్భంలో రెండు వర్గాలమధ్య జరిగిన కొట్లాటకారణంగా ముగ్గురు వ్యక్తులు మరణించారు 28 మంది గాయపడ్డారు.

సిల్‌చార్‌లో నేటి ఉదయం నుండి రేపటివరకు కర్ఫ్యూ నిబంధనలను విధించారు.

పి. ఎస్. పి. సోషలిస్టు పార్టీల విలీనీకరణ యత్నానికి చుక్కెదురు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1

సోషలిస్టు మేనిఫెస్టో ప్రాతిపదికపైన సోషలిస్టు పార్టీల విలీనీకరణ జరుగాలన్న ప్రతిపాదనను ప్రజాసోషలిస్టుపార్టీ నాయకత్వం తిరస్కరించిందని ఆరోపిస్తూ ఇక ప్రజా సోషలిస్టు పార్టీకి చెందిన వివిధ శాఖలు సోషలిస్టు పార్టీతో సమైక్యం కావాలని సోషలిస్టుపార్టీ జాతీయ సమితి నేడు తీర్మానం చేసింది.

ఉత్తర ప్రదేశ్ రాజస్థాన్ అసెంబ్లీలలో ఉభయ పార్టీల శాసన సభ్యులు సోషలిస్టు మేనిఫెస్టో ప్రాతిపదికగా అంగీకరించి ఏర్పాటుచేసిన యునైటెడ్ సోషలిస్టు పార్టీలు. సోషలిస్టు పార్టీ నియమావళి కర్మ శిక్షణకు లోబడి పార్టీ శాసన సభా శాఖలుగా వ్యవహరించి విర్జయించు కోవాలని జాతీయ సమితి ఆహ్వానించింది.

సోషలిస్టు పార్టీ జాతీయ సమితి రెండు రోజులపాటు సమావేశంసమాప్తమైనపిదపసమితిఆమోదించినతీర్మానాన్ని పార్టీ ప్రతినిధి పత్రికా ప్రతినిధులకు చదివి వినిపించారు.

సోషలిస్టుపార్టీతో తమకు పొలసీలిభేదాలు ఏమీలేవని కేవలం వ్యక్తులమధ్య ఘర్షణ కారణంగానే సామువేరుగా పనిచేస్తున్నామని పి. యస్ పి. యకులతో ఒకవర్గం చెబుతూ వచ్చింది ఇప్పుడు సోషలిస్టుపార్టీ పొలసీలను తుంగలోకి తొక్కమని కోరుతూ పి. యస్. పి. నాయకులు ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారని తీర్మానం పేర్కొన్నది.

ఉత్తరప్రదేశ్ సోషలిస్టు ప్రజాసోషలిస్టు శాసనసభ్యులు యునైటెడ్ సోషలిస్టుపార్టీకి పార్టీపదికగా అంగీకరించిన సోషలిస్టు మేనిఫెస్టో ఆధారంగా సోషలిస్టు సమైక్యత జరగాలని భరత్‌పూర్ మహాసభ ఆహ్వానాన్ని పి యస్. పి నాయకత్వం తిరస్కరించినందుకు సోషలిస్టుపార్టీ జాతీయసమితి తన తీవ్రనిరసనను తెలియచేసింది.

పి. యస్. పి. కార్యవర్గ తీర్మానం సోషలిస్టు సమైక్యత జరగాలని ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులు. కార్యకర్తలు శాఖలు కోరుతున్నదానికి పూర్తిగా భిన్నంగా ఉన్నదని శక్తివంతమైన సోషలిస్టుపార్టీ ఏర్పడాలన్న కాంక్షను పి. యస్. పి నాయకత్వం వమ్ము చేసిందని సోషలిస్టుపార్టీ జాతీయసమితి తనతీర్మానంలో పేర్కొన్నది.

కాశ్మీర్ వివాద పరిష్కారానికి ఎట్టి ప్రతిపాదన చేయలేదు

టాల్‌బోట్ ఢిల్లీ పర్యటనపై అమెరికా విదేశాంగకార్యదర్శి ప్రకటన

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ.)

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై అమెరికా ఎటువంటి ప్రత్యేక పథకాన్ని ప్రతిపాదించ లేదని, అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్ నేడు అన్నారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్న అమెరికా ప్రభుత్వపు సమీప పాశ్చాత్య, ఆగ్నేయాసియా వ్యవహారాల శాఖ సహాయక కార్యదర్శి ఫిలిప్‌టాల్‌బోట్ అటువంటి ప్రత్యేక సూత్రాన్నేదీ తమవెంట కొనిపోలేదని రస్క్ అన్నారు.

ఆయన నేటి ఉదయం ఇక్కడ ఒక పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టాల్‌బోట్ అనేక విషయాలపై చర్చలు జరిపేందుకై న్యూఢిల్లీ వెళ్ళారని అన్నారు

అక్కడ ఉన్న అమెరికా రాయబార అధికార నివాసానికి "రూజ్‌వెల్ట్" పేరును పెట్టిన సందర్భంలో, కెన్నెడి వందేళాన్ని అందజేయడం కూడా టాల్‌బోట్ కార్యక్రమాలలో ఒకటి అని ఆయన అన్నారు.

ఆయన అక్కడ ఉన్న కాలంలో, కాశ్మీర్ సమస్యకు సంబంధించిన విషయాలతో సహా, రక్షణ సమస్యలు, యితర అంశాలకు సంబంధించిన విషయాలను గురించి, సీనియర్ అధికారులతోనూ, యితర ఉద్యోగులతోనూ సంభాషణలు జరపారని డీన్ రస్క్ అన్నారు.

కాశ్మీర్ సమస్యను గురించి భారత పాకిస్తాన్‌మధ్య సాగుతున్న చర్చలను

(మిగతా 6వ పేజీలో)

ఒక సిగరెట్టు విలువైన బహుమతులను సంపాదించి పెట్టడం
ఎప్పుడైనా విన్నారా ? ఇదిగో - మీకొక అవకాశం

"పనామా సిగరెట్టు" స్టాలుకు విచ్చేయండి.

(ప్రదర్శన కార్యాలయానికి ఎదురుగా)

బహుమతి కూపను స్కీము క్రింద అనేక ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వబడుతున్నాయి.
ఎక్కువేమీ చెల్లించకుండా పనామా సిగరెట్ ప్యాకెట్టును కొని దగువ తెలిపిన బహుమతులకుగాను బహుమతి కూపన్‌ను పొందండి.

			మార్కెట్ ధర
1-వ	బహుమతి	హిమాలస్ రెఫ్రిజరేటర్	రు. 1,180–00
2-వ	బహుమతి	టెలిరాడ్ రేడియో 6 వాల్వులు 4 బ్యాండ్	రు. 595–00
3-వ	బహుమతి :	గోదెజ్ స్టోర్ వెల్ అలమారు - 4 షెల్ఫులతో	రు. 275–00
4-వ	బహుమతి	ఉషా డొమెస్టిక్ డీలక్స్ ఫుట్ కుట్టుమిషను	రు. 240–00
5-వ	బహుమతి	హెర్ క్యులెస్ సైకిలు. పీటు. గంట స్టాండుతో పూర్తి సైకిలు	రు. 200–00
6-వ	బహుమతి	సోఫా కమ్ బెడ్	రు. 190–00
7-వ	బహుమతి	ఉషా డిప్లొమాట్ పెడెస్టల్ అమలేటింగ్ పంఖా	రు. 180–00
8-వ	బహుమతి	బసశా రేడియో	రు. 180–00
9-వ	బహుమతి :	బల్లతోసహా 4 ఉక్కు మడత కుర్చీలు	రు. 180–00
10-వ	బహుమతి	do	రు. 120–00
11-వ	బహుమతి	do	రు. 110–00
12-వ	బహుమతి	ఎనిమిది రోజుల వైండింగ్ గడియారం	రు. 90–00
13-వ	బహుమతి	ఈగల్ ఫ్యాన్సు	రు. 40–00
		మొత్తం	రు. 3,480–00

ఇవిగాకుండా, ఈ రోజున మాత్రం కొనే ప్రతి ఒక్కరికి ఉచితంగా " బుక్ మ్యాచెస్ " ఇవ్వబడును.
ఎగ్జిబిషన్ పూర్తయిన మరుసటి రోజున "డ్రా" జరుగును

"డ్రా" జరిగిన తర్వాత ఒక వెలలోగా గెలుపొందిన వారు తమ తమ బహుమతులను తిమకుపోని పక్షంలో అవి ఏ రెండవ ఒకసంస్థకు విరాళంగా ఇవ్వబడును. ఆ తర్వాత ముందు గెలుపొందినవారికి వాటి పై హక్కు ఉండదు.
బహుమతి పొందిన కూపన్ రెండవ భాగం పోయినలో పనామా సిగరెట్ డిస్ట్రిబ్యూటర్ల బాధ్యత ఏమీ ఉండదు.

డిస్ట్రిబ్యూటర్లు:
జి. ఎమ్. డోపి
"మెహరూ మనోర్" లోగ్గుబకుంట, హైదరాబాద్

పంచాంగం

శనివారం
2-2-1963

శ్రీ శుభకృత్ సంవత్సర మాఘ శుద్ధ నవమి రాత్రి 11-35 వరకు, కృత్తిక రాత్రి 3-19 వరకు వర్జ్యం పగలు 3-51 మొదలు 5 28 వరకు.

వ్యాపారస్థులకు:- వెండిబంగారాలు కొద్ది తేజి ప్రతిస్పర్ధ మార్గములందవు మూడెదినములు మంది మిర్చి కందులు తేజి

రైతులకు:- కూలీలతో తగాయిదాలు పశువులకు గాయాలు తగిలే సూచనలున్నవి మామూలు పనులు చూచుకొంటే మంచిది

మంచిచెడ్డలు:- దానధర్మాలకు దేవతా కార్యాలకు, దైవందిన కార్యాలకు మామూలు వృత్తి వ్యాపారాలకూ అనుకూలము ప్రయాణాలకు మాతన వ్యక్తులతో వ్యవహరించుటకు వ్యాయామక్రీడలకు,ప్రతికూలము. తొందరపాటు పనికిరాదు. స్నేహితుల సహాయం కోరవచ్చు.

అదృష్ట సంఖ్యలు:- 7-2-8

ఆంధ్రభూమి
శనివారం 2 ఫిబ్రవరి, 1963

డిగాల్ మంకుపట్టు

యూరపియన్ ఉమ్మడి మార్కెటులోకి చేరడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని పద్దెనిమిది మాసాల క్రితం తెలిసినప్పుడూ, అటు పిమ్మటా, మనం బ్రిటిష్ చర్యను వ్యతిరేకించాము. ఫ్రెంచి ప్రెసిడెంటు డిగాల్ ధర్మమాఅని ఉమ్మడి మార్కెటులో బ్రిటన్‌కు ప్రవేశం దొరక లేదని నిన్న మొన్న ప్రకటించినప్పుడు అయ్యో అని మనం విచారించాము. అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు అలా ఉంటాయి. బ్రిటన్‌కు మన ఎగుమతులు తగ్గిపోతాయని అప్పుడు వ్యతిరేకించాము బ్రిటన్ లేని ఉమ్మడి మార్కెటులోమనకు రక్షణ పరపతి ఉండవని యిప్పుడు విచారిస్తున్నాము.

బ్రిటన్ ప్రత్యర్థాన్ని డిగాల్ ఎందుకు అడ్డుపడ్డాడు? అంటే పైకి చెప్పే కారణాలు ఆర్థికమైనవి: లోపల ఉన్న ఉద్దేశాలు రాజకీయమైనవి. కామన్వెల్తు కుటుంబాన్ని వదలివేసి బ్రిటన్ రావాలఁటాడు డిగాల్ అనగా కామన్వెల్తు దేశాల వాణిజ్యానికి వ్యతిరేకించిన ప్రత్యేక రక్షణలకు అభ్యంతరం చెపుతున్నాడు:అంతేకాక బ్రిటన్‌లో వ్యవసాయదారులకు ప్రభుత్వం యిస్తున్న కొన్ని ప్రత్యేక సౌకర్యాల వల్ల బ్రిటన్ నుండి వ్యవసాయపు ఉత్పత్తి దినుసులు ఉమ్మడి మార్కెటులోకి వస్తే వాటి పోటీకి యూరపు మార్కెట్లు తట్టుకోలేవంటున్నాడు బ్రిటన్ యూరపు దేశాల వ్యవసాయ రంగాల మధ్యనున్న వ్యత్యాసం వల్ల ఆర్థికంగా సమస్య లుత్పన్నమవుతాయి కాబట్టి యిప్పటిలో బ్రిటన్‌ను చేర్చుకోవడం కుదరదంటున్నాడు

రోమ్ ఒడంబడిక ప్రకారం ఉమ్మడి మార్కెటు "ఆర్గురూ" పక్షపాతంగా ఆమోదిస్తే గాని బ్రిటన్ చేరడానికి వీలు లేదు మోకాలు అడంపెట్టి డిగాల్ మొండిగా నిలుస్తున్నాడు అదనికి లోలోపల జర్మనీ అడినోవర్ మద్దతు నిస్తున్నాడు తక్కిన సభ్యులకు డిగాల్ ప్రవర్తన అసహ్యకరంగా ఉన్నా చేసేదేముంది?

డిగాల్ యిప్పుడు చెపుతున్న అభ్యంతరాలు ఒక ప్రథమంలో బ్రిటన్ దరఖాస్తు పెట్టుకున్నప్పుడు లేవా? ఉన్నాయి కాని డిగాల్‌లో యిటీవల మార్పు వచ్చింది. తాను ఫ్రాన్సు దేశానికి "శాశ్వత ప్రెసిడెంటు"అయి ఇంచుమించు నియంతృత్వాధికారాలు సంపాదించాక. అతడికి కొత్త భావాలు కొత్త కోర్కెలు కలుగుతున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో తాను నిరాశ్రయుడిగా ఫ్రాన్సు నుండి పారిపోయినప్పుడు బ్రిటన్ ఆదరించి ఆశ్రయం యివ్వకపోతే డిగాల్‌కు రాజకీయ జీవితమే ఉండేది కాదు కాని కృతజ్ఞత చూపేవాడు రాజకీయ నాయకుడెలా అవుతాడు?

బ్రిటన్‌కు అడ్డుతగలడానికి డిగాల్ కున్న రాజకీయ కారణాలేమిటి? అంటే నేడు డిగాల్ ఆధునిక నెపోలియన్ కావాలని ప్రయత్నిస్తున్నాడు యూరప్ రాజ్యాలు ఫ్రాన్సు నాయకత్వంక్రిందకు రావాలి. అదీ అతని పట్టుదల. అటు సోవియట్ శిబిరం ఒకటు అమెరికా శిబిరం రెండింటి మధ్యా అంతబలవత్తరంగాను "యూరప్ శిబిరం" అనేది రూపొందాలి. యూరప్‌లో అమెరికా పెత్తనం కూడదు. బ్రిటన్‌ను చేర్చుకుంటే. పరోక్షంగా అమెరికా ప్రాబల్యం ఉండక తప్పదు. అంతేకాక. యూరప్ నాయకత్వం క్రమంగా బ్రిటన్‌కు పోవచ్చు. బ్రిటన్ వెనుక కామన్వెల్తు దేశాలున్నవి అమెరికా ఉంది. వాటి ముందర ఫ్రాన్సుకూ, ఫ్రెంచి వారి మాజీ వలస రాజ్యాలకూ ప్రాముఖ్యం పోతుంది. ఇన్ని రకాలుగా ఆలోచించి బ్రిటన్‌ను దెబ్బ కొట్టాలని డిగాల్ ప్రయత్నిస్తున్నాడు. ప్రస్తుతానికి విజయం పొందాడు.

తరువాతి పరిణామాలెలా ఉంటాయి?-అంటే చెప్పడం కష్టం. డిగాల్ ప్రవర్తన అమెరికాకు గాని యూరప్ రాజ్యాలకు గాని నచ్చడం లేదు. జర్మనీపై ఒత్తిడి తెచ్చి. తద్వారా ఫ్రాన్సును (డిగాల్‌ను) లొంగదీయాలని కెన్నెడీ ప్రయత్నిస్తున్నాడు. బ్రిటన్ లేని యూరపియన్ సమాఖ్యలో ఫ్రాన్సు జర్మనీలు బలపడి విజృంభించితే. ఏనాటికైనా రష్యాతో కయ్యానికి కాలు దువ్వవచ్చు. వృద్ధుడైన అడినోవర్ కొద్ది కాలంలో పదవీవిరమణ చేయనున్నాడు అప్పుడు డిగాల్ ఇంకా బలపడి యూరప్‌లో స్వైర విహారం చేయడానికి ప్రయత్నిస్తాడు కెన్నెడీ భయం అదీ ఇటలీ, బెల్జియమ్ వంటి దేశాలు బ్రిటన్ పక్షాన ఉన్నాయి. ప్రస్తుతానికి బ్రిటన్ ఓడిపోయినా ఉత్తరోత్రా డిగాల్ దిగివచ్చి బ్రిటన్ చేరికకు సమ్మతించకపోతే. యూరప్ సమాఖ్య మూలఅళయమే దెబ్బతిని చీలికలకు దారితీయవచ్చు. ఉమ్మడి మార్కెటు నాటకంలో యిది చివరి అధ్యాయం మట్టుకు కాదు.

దండకారణ్య ప్రజల అభివృద్ధి ప్రణాళికలు

అమలు పరిచటానికి నిధులు కేటాయించాలని అభ్యర్థన

కోరాపట్ ఫిబ్రవరి 1

దండకారణ్య అభివృద్ధి సంస్థ ఇటీవల ఇక్కడ సమావేశమై స్థానిక కొండతెగ ప్రజల అభివృద్ధి కోసం, ఆమోదం పొందిన ప్రణాళికలను అమలు పరచటానికి గాను నిధులను కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

1962-64 పంచవర్షరానికి ఈప్రాజెక్టు కోసం కేటాయించిన బడ్జెట్‌ను తగ్గించిన దృష్ట్యా ఈ అభ్యర్థన చేయటం జరిగింది. అధికంగా నిధులు లభ్యం కాని పక్షంలో, ఆమోదం పొందిన ప్రణాళికలను పాయిదా వేయవలసి వుంటుందని ఈ సమావేశం వ్యక్తపరిచింది.

రాజకీయ పర్యావలోకనం

మద్యనిషేధం: నినాదాలూ, నిజస్థితీ

దేశంలో చాలామంది నాయకులను పీడిస్తున్న దౌర్బల్యం ఒకటుంది- ఆలోచన లేకుండా అనేయడం. తర్వాత ఆలోచించడం ఆఖరికి పరిస్థితుల ప్రాబల్యం వల్ల అన్న మాటను పునఃసంహరించుకోడం లేదా వక్రభాష్యం చెప్పడం, పరి వీలు కాకపోతే పత్రికలు తప్పురాశాయి అనొచ్చు ఉదాహరణగా "దురాక్రమణ పూర్తిగా వైదొలగే వరకూ చైనాతో సంప్రదింపులు ఎలాటి సందర్భంలోనూ తలపెట్టడం దేశ ప్రతిష్ఠకు భంగకరం"అని ముందు ఆలోచన లేకుండా అనడం జరిగింది తర్వాత కొలంబోలో ప్రతిపాదనలు వచ్చేవరికి "చైనాతో సంప్రదింపులు చేయకూడదని అనడం దురదృష్టకరం"అని అదే గొంతుకతో అనడం

ఇలాటిదే తాజాగా మరొకటి వచ్చింది మొన్న ఢిల్లీలో భారత సేవక్ సమాజ్ కేంద్ర మండలి సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర ప్రధాని శ్రీ నందా అన్నారు "మద్యనిషేధం నిరోధించటం ఓటమినిఅంగీకరించడమే." అని. మద్యనిషేధం నిరోధించడాన్ని దేశం ఓటమితో ముడిపెట్టడం విపరీతం. ఎందుకంటే, ఆ మధ్య ఢిల్లీలో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో మద్యనిషేధాని ద భారతదేశం అంతటా ఒకే పద్ధతి ఉండాలనే విషయంలో ఏ నిర్ణయం జరగలేదు. సమావేశం వాయిదా పడింది వచ్చే సమావేశంలో మద్యనిషేధం తీసెయ్యాలని నిర్ణయం జరిగితే. శ్రీ నందా తమ ఓటమిని అంగీకరించి అమలు జరుపుతారా?ఇలాటి వివాదగ్రస్తమైన విషయాలలో పెద్ద హోదాలలో వున్న మంత్రులు తమ దేశకాలపుదేశకాలకు లొంగి మరీ తుడిచిపెట్టేటంత వ్యాఖ్యలు చెయ్యడం ముందు ముందు తికమక పరిస్థితులకు దారి తీస్తుంది.

అదే సమావేశంలో ప్రస్తావిస్తూఆయన మరొక అంశాన్ని బయటపెట్టారు "మద్యనిషేధం రాజ్యాంగంలో సారధ్య సూత్రాలలో భాగంగావుంది. అందువల్ల దానిగురించి పునః చర్చ తేకూడదు" అని రాజ్యాంగంపట్ల మంత్రిగారికి యింత గౌరవం. భక్తి పత్రిపత్తులు వుండటం ముదావహం. అయితే యీ సారధ్య సూత్రాలు

ఎన్. వి. యల్

(Directive Principle) కేవలం సలహాదారులు మాత్రమే, న్యాయస్థానాలు యీ విషయాలమీద నిర్ణయాలు చేయడానికి వీలులేదు (Non. Justiciable) ఇంతకీ రాజ్యాంగంలో ఎన్నో ఆర్థిక మూముఖ్యమూ అయిన నిబంధనలనే అవసరమైనపుడల్లా ప్రభుత్వం సవరణ చేస్తూ నేవుంది ఇప్పుడు అటార్నీ జనరల్ పదవిని కేంద్ర న్యాయమంత్రి పదవిని విలీనీకరణ చేయడంతోపరం రాజ్యాంగంలో ముఖ్యమైన 76 వ నిబంధనను సవరణచేయడానికిప్రభుత్వం వెనుకాడడంలేదు. ఈ ఆత్యయిక పరిస్థితిలో యీ సవరణవల్ల ఒరిగే లాభం ఏమీలేదు అటువంటప్పుడు ఏ సవరణా అక్కరలేకుండానే ఒక సలహామాత్రపు సూత్రాన్ని ఆత్యాయిక పరిస్థితివ్యాప్యా అమలుజరపకుండా, ఆర్థిక ప్రయోజనాన్ని సాధించడం విజ్ఞతకాదా? అవసరమైతే యీ అత్యవసర పరిస్థితిపోయి శాంతియుత వాతావరణం దేశంలో నెలకొన్నాక తిరిగి మద్యనిషేధాన్ని అమలు పర్చుకోవచ్చుకదా.

తలపెట్టిన ప్రయోజనాన్ని మద్యనిషేధం సాధించలేదని దొంగ సారాతయారు చేయటాన్ని ఆరికట్టలేకపోతున్నామనీ యీ విధానాన్ని అమలుజరిపే అధికారులే చెప్తున్నారు ఒకేదేశంలో ఒకే పౌరసత్వంగల జనులు యీ మద్యనిషేధ చట్టంవల్ల ఒక రాష్ట్రంలో దోషులుగాను వేరొక రాష్ట్రంలో నిర్దోషులుగానూపరిగణింపబడుతున్నారు

ఆంధ్రప్రదేశ్ లాటి ఒకే రాష్ట్రంలో ఒక ప్రాంతంలో మద్యపానం శిక్షింపబడుతూంది మరొక ప్రాంతంలో విస్తృతగా భావించబడుతూంది తాగదలుచుకున్న వాళ్ళు ఎలాగూతాగుతున్నారు. రాజధాని నగరానికి యిందు కోసరం యాత్రలు చేస్తున్నారు చాలా మంది ఎటొచ్చీ పేదో పాంధిక ప్రయోజనాన్ని సాధిస్తున్నాం అనుకుంటూ ఆత్మవంచన చేసుకుంటూ అర్థికంగా నష్టపడుతూంది ప్రభుత్వం.

అసలు యీ రాజకీయ, న్యాయ సంబంధమైన అవకతవకలన్నీ అంతగా ముఖ్యం కానవే అనుకుందాం. కేవలం ఆర్థిక విషయాలనే తీసుకుందాం ఈ ఆత్యాయిక పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థ చాలా ఒడుదుడుకులకు గురి అవుతుంది యుద్ధ సమయంలో ఆర్థిక వ్యవస్థను రూపొందించే తీరు వేరు. శాంతి యుత

(మిగతా 6వ పేజీలో)

విశ్వవాఙ్మయార్థ్ధి

"తిండి కలిగితేకండగలదోయ్" అన్న ముక్క ప్రాముఖ్యాన్ని మరీ ఎక్కువగా గుర్తించి ఇటీవల కేంద్ర మంత్రులు "క్యూ"లో నిలబడి ప్రధాన రోపన్యాసాలు దిస్తున్నారు ప్రధానం ఉపన్యాసం అనేపి ముందుపుట్టి తరువాతనే రాజకీయ నాయకులు పుట్టారు గనుక వాటిని గురించి ప్రత్యేకంగా చెప్పుకో వలసిన అవసరం అట్టే కనిపించడంలేదు

పెద్ద మునులే ముతకా విషయం అలా ఉంచేస్తే, ఇవాళ పనివారైన రేపు పెరిగి పెద్దయి దేశ సౌభాగ్యానికి తోడ్పడ వలసిన బాలి పౌరుల శరీర నిర్మాణం ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రాజధాని నగరంలో మూడు రోజులుపాటు గోష్ఠి జరిగింది.

ఈ గోష్ఠి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యాన జరిగింది. పలు ప్రాంతాల నుంచి నిపుణులు విచ్చేసి తమ తమ ప్రాంతపు అనుభవాలను గుదిగ్రుచ్చి కూలంకషంగా చర్చించి కొన్ని సూచనలను కూడ సెలవిచ్చారు. వాటిని ఆయా దేశాల ప్రభుత్వాలు అమలు జరిపేటందుకుగాను వాటిని పదిలంగా అంతర్జాతీయ సంస్థలకు నివేదిస్తారు. ఏ గోష్ఠికానీ, ఏ కమిటీకానీ తాము చేయవలసిన కర్తవ్యాన్ని తాము సక్రమంగా చేసూనే ఉన్నాయి. గోష్ఠి కార్యక్రమము ఏర్పాటు చేయడం కమిటీలను ఏర్పరచడం ఏ అంతర్జాతీయ సంస్థలదో కేంద్ర ప్రభుత్వానిదో రాష్ట్ర ప్రభుత్వానిదో అయి ఉంటుంది. వారూ తినగలడా అంటే అటు అది లేదు. శక్తివంచన లేకుండా వాటిని ఎప్పటికప్పుడు చేత కప్పుడు ఏర్పరచి చేతులు దులిపేసుకుంటూ ఉంటారు.

అయితే ఆ గోష్ఠులు కమిటీలుఏర్పడి సెలవిచ్చిన సూచనలను అమలులో పెట్టేది ఎవరోమాత్రం తేలడంలేదు. ఈలోగా ఆ సూచనలు గాలి ఊపుకి అయిపూ అంతూ లేకుండా జేరిపోతాయి-మళ్ళీ కొత్త గోష్ఠులు మొదలు ప్రభుత్వ నిబ్బందికి కాలక్షేపం కలిగించడానికి

ఇంతకీ మొన్న మూడురోజులూ పండుడిగా జరిగిన గోష్ఠిలో తెలిసిన విషయమేమిటంటే శిశువు చాలాకాలంవరకూ తల్లిపాల మీదే ఆధారపడుతోంది అని తల్లిపాల మీదకాక తండ్రిపాల మీద ఆధారపడుతుందట కానీ .... అన్నట్టు అసలు ఆ మధ్య కొంతకాలం మన దేశంలో పిల్లలకు తల్లి పాలివ్వడం అనాగరికంగా తలచడం జరిగింది. మళ్ళీ ఇప్పుడు పిల్లలకి రెండుమూడేళ్ళు వచ్చే వరకూ పాలిస్తామని చెప్పుకోవడం ఫాషనయింది. పాటక జనంలో పిల్లలకు తల్లిపాలు పరిపోతున్నాయి కాని ఇక ఆ పైజనంలో మాత్రం ముఖ్యంగా మన దేశంలో పిల్లలకు సరిపడిన పాలు తల్లిదగ్గిర ఉండడంలేదూ అంటే అది వచ్చినీజం. పాటకజనం తినే జొన్నరొట్టెలు,తక్కువ ధరలో వాళ్ళు కొనుక్కుతినే చిన్న చేపలు, సముద్రపు ఉప్పు చెపలు మొదలైనవి మధ్యతరగతివారు తినడానికి భేషజం పడతారు. దాని స్థానే పోషకాగా బలవర్ధకమైన పదార్థాలను కొని వుపయోగిస్తారు. ఇవన్నీ పోతపాలు తప్పదు, పరే అటు మరీ శ్రీమంతుల ఇండ్లలో అయితే పిల్లలకు పాలివ్వడం తల్లులపని కాదన్నది కొత్తగా చెప్పుకోవలసిన విషయమేమీ కాదు.

ఇంకా తల్లులకు పిల్లల ఆహారంపట్ల ఉన్న కొన్ని అపోహలవల్ల వారికి పరిఅయిన పోషక పదార్థాలను ఇవ్వడం లేదని అన్నారు. ఏకాస్త సలతగా ఉన్నాఇహ కటిక లంఖణం చేయించేయడంవల్ల పిల్లి ఆరోగ్యం మరీ దెబ్బతినడం జరుగుతోందట. నిజమే ఈ విషయమైన గంద్రగోళం ఎక్కువగానే ఉంది అలోపతి హోమియోపతి. ఆయుర్వేదం గృహ చిట్కాలు ఇన్ని రకాలైన మందులు అన్నింటికీ అన్ని రకాల అనుపానాలు ఉండడంవల్ల మందిస్తూ ఆహారంకూడా ఇవ్వవచ్చు పదో తెలియక ఒకరిది అంటున్నారని, ఒకరది అంటున్నారని మొత్తానికి అయోమయంగానే ఉంటుంది. తల్లి పరిస్థితి అనూహ్యంగా వస్తూన్న ఆదాయాలు సంప్రదాయాలు కొత్త రకపు మందుల వాడకం ఈ రెంటిని కలగా పులగం చేయడంలో కొన్ని ఆనవాలు దాపురిస్తున్నాయి. ఈ విషయాలలో తల్లులకు సిలంగానే శిక్షణ చాలా అవసరంగా తోస్తోంది శిశు వైద్యులకు, మాతా శిశు సంక్షేమ కార్యకర్తలకు పిల్లల వారులలో ఉండే నర్సులకు ఈ వివిని ఎప్పుగప్పే వివి నానుకూల పడ ఎచ్చునని గోష్ఠిలో పెద్దలు భావించారు ఈ వివిని పత్యరాలే వాటికి అప్పగిస్తారని మనమూ భావిద్దాం. అంతకంటే సామాన్యులం మనం మాత్రం ఏం చేయగలం?

—(రమాదేవి)

బ్రిటిష్ లేబర్ పార్టీ

నాయకత్వానికై ముగ్గురు అభ్యర్థుల పోటీ

లండన్, ఫిబ్రవరి 1 (రాయిటర్)

బ్రిటిష్ లేబర్ పార్టీ అగ్ర నాయకత్వం కోసం హెరాల్డ్ విల్సన్, జార్జ్ బ్రౌన్, జేమ్స్ కాల్హాన్‌లు పోటీ చేయనున్నట్టు నిన్న రాత్రి పార్టీ అధికారికంగా ప్రకటించింది.

హ్యూ గెయిట్ స్కెల్ మరణం వల్ల పార్టీ నాయకత్వానికి ఖాళీ ఏర్పడటంతో ఈఎన్నికలు జరుపవలసివచ్చింది పైముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు.

వచ్చే వారంలో జరుగనున్న ఈ ఎన్నికలలో బ్రిటిష్ పార్లమెంటులోని 243 మంది లేబర్ పార్టీ సభ్యులు పాల్గొంటారు ఈనెల 7వ తేదీన ఎన్నికలఫలితం ప్రకటిస్తారు. రహస్య బ్యాలెట్ పద్ధతిపై ఓటింగు జరుగుతుంది.

బాగ్దాద్, ఫిబ్రవరి 1

బాగ్దాద్‌లో యుగోస్లావియా రాయబారి ఫ్రాంక్ ప్రిమోజిచ్ నిన్న చెనిస్ ఆడుతూ ఉండగా మధ్యలో గుండెపోటు వచ్చి హఠాత్తుగా మరణించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై చర్చలు సమాప్తి

సమితి కార్యాలయం, న్యూయార్క్, ఫిబ్రవరి 1

సోవియట్ యూనియన్ సూచనను పురస్కరించుకొని అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై ప్రాన్స్ సమ రాజ్యాల సంప్రదింపులు నిన్నటితో పరిసమాప్తమైనట్టు, అమెరికా నిరాయుధీకరణ సంస్థ నిన్న రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నది.

కసావుబూతో ఫుట్‌బాల్ చర్చలు ఫలప్రదం

లియోపాల్డ్‌విల్, కాంగో, ఫిబ్రవరి 1

కాంగో ప్రెసిడెంట్ కసావుబూతో జాన్‌విల్ ప్రెసిడెంట్ ఫుట్‌బాల్ సంఘాలతో ఫలించడంతో, కాంగో నదికి ఉభయ తీరాలలో ఉన్న జాన్‌విల్, లియోపాల్డ్‌విల్ నగరాల మధ్య చాలా కాలంగా కొనసాగుతూ వస్తున్న వైషమ్యం సమసిపోయినట్లైంది.

మహమ్మదుగూడాలో పూరిగుడిసెల తొలగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1

ఐదవనగర మేజిస్ట్రేటు ఉత్తరువులపై మహమ్మదుగూడావద్ద నున్న 400 పూరిగుడిసెలను, గత బుధవారంనాడు నిరాకరగూడ పోలీసులు అక్కడిమండి తొలగించారు.

శ్రీ యస్. బాబయ్య అనే వ్యక్తికి చెందిన స్థలంలో కొంతమందివాయకుల ప్రోత్సాహంతో వీరు అక్రమంగా గుడిసెలను వేసుకున్నారని తెలుస్తున్నది.

అణ్వస్త్ర పరీక్షల తనిఖీ ఏర్పాట్లపై పరిశీలన

(ఐక్యరాజ్యసమితి)
జనవరి 31 (డి. పి. ఎ)

అనుమాన ప్రదేశాలలో ప్రత్యక్ష తనిఖీ ఏ విధంగా నిర్వహించాలనే విషయమే, అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై అమెరికా రష్యాల మధ్య ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న సంప్రదింపులలో ప్రధానాంశంగా పరిణమించింది.

భూగర్భంలో ఏ విధమైన అణ్వస్త్రాలను పరీక్షించడం జరుగుతున్నదో అనే విషయాన్ని నిర్ధారించడానికి ఈ తనిఖీ ఏర్పాటుచేయడం. తనిఖీ నిర్వహణపద్ధతులను ఏ విధంగా రష్యా రూపొందిస్తుందో తెలుసుకోవడానికి అమెరికా ప్రతినిధులు ఇంతవరకు ప్రయత్నించారు ఈ తనిఖీఏర్పాట్లను"సూత్రప్రాయంగా రష్యా అంగీకరించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రత్యక్ష తనిఖీ నిర్వహణలో ఎంత మంది సభ్యులు ఉండాలి అనేటువంటి పెక్కు విషయాలను నిర్ధారించవలసి ఉన్నది ప్రత్యక్ష తనిఖీ అవసరమైతే యీ అత్యవసర పరిస్థితిపోయి శాంతియుత వాతావరణం దేశంలో నెలకొన్నాక తిరిగి మద్యనిషేధాన్ని అమలు పర్చుకోవచ్చుకదా.

తలపెట్టిన ప్రయోజనాన్ని మద్యనిషేధం సాధించలేదని దొంగ సారాతయారు చేయటాన్ని ఆరికట్టలేకపోతున్నామనీ యీ విధానాన్ని అమలుజరిపే అధికారులే చెప్తున్నారు ఒకేదేశంలో ఒకే పౌరసత్వంగల జనులు యీ మద్యనిషేధ చట్టంవల్ల ఒక రాష్ట్రంలో దోషులుగాను వేరొక రాష్ట్రంలో నిర్దోషులుగానూపరిగణింపబడుతున్నారు

ఆంధ్రప్రదేశ్ లాటి ఒకే రాష్ట్రంలో ఒక ప్రాంతంలో మద్యపానం శిక్షింపబడుతూంది మరొక ప్రాంతంలో విస్తృతగా భావించబడుతూంది తాగదలుచుకున్న వాళ్ళు ఎలాగూతాగుతున్నారు. రాజధాని నగరానికి యిందు కోసరం యాత్రలు చేస్తున్నారు చాలా మంది ఎటొచ్చీ పేదో పాంధిక ప్రయోజనాన్ని సాధిస్తున్నాం అనుకుంటూ ఆత్మవంచన చేసుకుంటూ అర్థికంగా నష్టపడుతూంది ప్రభుత్వం.

అసలు యీ రాజకీయ, న్యాయ సంబంధమైన అవకతవకలన్నీ అంతగా ముఖ్యం కానవే అనుకుందాం. కేవలం ఆర్థిక విషయాలనే తీసుకుందాం ఈ ఆత్యాయిక పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థ చాలా ఒడుదుడుకులకు గురి అవుతుంది యుద్ధ సమయంలో ఆర్థిక వ్యవస్థను రూపొందించే తీరు వేరు. శాంతి యుత

(మిగతా 6వ పేజీలో)

నెహ్రూ ప్రకటనపట్ల యుగోస్లావియా పత్రిక హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

తటస్థవిధానంలో నమ్మకం ఉన్నందువల్ల ఇటువైపు కూడా, భారతదేశం ఆ విధానాన్నే అనుసరిస్తుందని పార్లమెంటులో ప్రధాని నెహ్రూచేసిన ప్రకటనపట్ల యుగోస్లావియా పత్రిక "బోరా"హర్షం ప్రకటించింది.

ఆసియాలో గొప్పరాజ్యమైన భారతదేశ భవిష్యత్తు దృష్ట్యానేకాక అంతర్జాతీయ సంబంధాలదృష్ట్యాకూడా ఇండియా తటస్థవిధానాన్ని అనుసరించడం అత్యంత ప్రధానమని ఆ పత్రిక పేర్కొన్నది.

భారతదేశం ఇటీవల దురాక్రమణకు గురిఅయినందువల్ల అనూచానంగా వస్తున్న తటస్థవిధానాన్ని విడవాడవలసి వచ్చినదని, పశ్చిమరాజ్యాల కూటమిలో చేరుతుందని భావించడం జరిగినదని ఆ పత్రిక పేర్కొన్నది.

"కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆసియా, ఆఫ్రికారాజ్యాలే కాకుండా అమెరికా. రష్యాలుకూడా తటస్థ విధానంపట్ల హర్షాన్ని ప్రకటిస్తున్నవి నేటి పరిస్థితిలో ఆ విధంగా కోరడం అవసరమని ప్రధాని నెహ్రూ నిర్ధారించారు" అని కూడా ఈ పత్రిక పేర్కొన్నది

యుగోస్లావియా ప్రభుత్వ వైఖరినే సాధారణంగా ఈ పత్రికా వ్యక్తం చేస్తుంది. ఆ పత్రిక ఇంకా ఇలా పేర్కొన్నది." శీఘ్రగతిన మార్పుచెందుతూ నూతన లక్షణాలను సంతరించుకొంటున్న ఈ ప్రపంచంలో తటస్థ విధానాన్ని కంకిచడానికి ఇది తరుణంకాదు మిడు మిమ్మటి అంతర్జాతీయ జీవితరంగంలో శాంతియుత సహజీవన సూత్రానికి అధికతర ప్రాధాన్యం సిస్తున్నట్లు ప్రపంచ పరిణామంవల్ల ధ్యోతకమవుతున్నది."

విమర్శకాగ్రేసర శ్రీ బండారు తమ్మయ్యగారికిసన్మానం

విజయవాడ, ఫిబ్రవరి 1

కృష్ణా జిల్లా గన్నవరం తాలూకా దేవరపల్లి గ్రామములో విమర్శ కాగ్రేసర శ్రీ బండారు తమ్మయ్యకు జనవరి 27వ తేదీ సాయంత్రము సన్మానం జరిగింది

సన్మాన సభకు ఉభయ భాషా ప్రవీణ శ్రీ లోడేపూడి వెంకట్రావు అధ్యక్షత వహించి 40 సంవత్సరాల నుంచి శ్రీ తమ్మయ్య చేస్తున్న సాహిత్య సేవను కొనియాడారు శ్రీ తమ్మయ్య ఆంధ్రీకరించిన కుమార సంభవము అనే కావ్యమును శ్రీ పెద్దివెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.

శ్రీ తమ్మయ్య తాము తెనిగించిన కుమార సంభవమును గురించి వివరించి కుమార సంభవమును దేవతావాస్తవ్యులును ఆయుర్వేద వైద్యులు నగు శ్రీ చిమటాల చంద్రశేఖరయ్యకు సమర్పించారు

శ్రీ చంద్రశేఖరయ్య చందన తాంబూలములను, కాళ్ళగుర శాలువను మాత్మ పత్రములను, సూటపదారు రూపాయలను, చోరగుడి గ్రామనాస్తవ్యులయిన శ్రీమతి చిమటాలకోటి వాగమ్మ మాతృ పత్రములను కవిగారి కొసంగి సన్మానించారు

శ్రీయుతులు విష్ణుభట్ల రామలింగ శాస్త్రి లోగంటి దుర్గామల్లి కార్యనరావు చలవాది రామయ్య యల్. వి. కృష్ణయ్య కోళ్ల బాపిరాజు, పి. చెన్నబసవ దేవరపల్లి వెంకటసుబ్బారావు శ్రీ తమ్మయ్య కావ్యమును ప్రశంసించారు.

శ్రీయుతులు గిద్దలూరు చెంచు నివర రావు బూసా చినవీరయ్య ప్రశంసా పద్యములను చదివారు.

శ్రీ తమ్మయ్య కృతి భర్తను ఆశీర్వదించారు శ్రీ చంద్రశేఖరయ్య వందన సమర్పణ చేశారు.

'విశాఖా లివ్వడానికి వర్తకులు ముందుకు రావాలి'

కరీంనగర్ సభలో మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి విజ్ఞప్తి

కరీంనగర్, ఫిబ్రవరి 1

జాతీయ రక్షణ నిధికి వ్యాపారస్థులు అందరికన్న ఎక్కువగా విరాళాలు ఇవ్వాలని కార్మిక, రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఇటీవల ఇక్కడ అన్నారు చైనా దురాక్రమణను సమర్థవంతంగా ప్రతిఘటించటానికి దేశంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు.

ఇక్కడ తీరంబాజ్ టాకీస్‌లో స్థానిక వ్యాపారస్థుల సమావేశంలో మంత్రి ప్రసంగించారు. శ్రీ రామచంద్రం అధ్యక్షత వహించారు కరీంనగర్ వ్యాపారస్థుల సంఘం తరపున జాతీయ రక్షణ నిధికి విరాళంగా 51 వేల రూపాయలను ఆయన మంత్రికి సమర్పించారు

మంత్రి వ్యాపారస్థులను అభినందించారు. ప్రస్తుతం తాము ఇచ్చిన విరాళంతోనే సంతృప్తి పడరాదనీ, దేశం ప్రమాదం నుండి బయటబడే వరకూ రక్షణ నిధికి విరాళాలు ఇస్తూనే ఉండాలని మంత్రి శ్రీ గురుమూర్తి వ్యాపారస్థులను కోరారు జాతీయ రక్షణ నిధికి వాలుగు లక్షల రూపాయలు విరాళమిచ్చిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ పనివారలను ప్రస్తుతిస్తూ వ్యాపారస్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి చెప్పారు తమ దేశభక్తిపట్ల అపోహలు కలుగకుండా వుండేందుకు ధనిక వర్తకులు ఉదారంగా విరాళాలివ్వాలని జాతీయ రక్షణ నిధికి విరాళాలు ఇవ్వటమే త్యాగానికి శత్రువును ప్రతిఘటించాలన్న కృత నిశ్చయానికి చిహ్నమని ఆయన అన్నారు. ధనిక వర్తకులవారు సామాన్య ప్రజల సంక్షేమ సంరక్షకులని గాంధీజీ అభిప్రాయపడ్డారని ఆయన అన్నారు దేశంలో ఉద్భవించిన నిశ్చిన్నకర ధోరణలు అదృశ్యం కావటం సంతోషదాయకమని ఆయన అన్నారు. చైనా దురాక్రమణ కారణంగా జాతీయతా భావం పలువైపులా వెల్లి విరిసిందని శ్రీ గురుమూర్తి అన్నారు

మన స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామిక జీవిత విధానాన్ని పరిరక్షించుకోవటానికి ఈ జాతీయతా భావం అత్యంత అవశ్యకమని ఆయన పేర్కొన్నారు.

అమెరికా బ్రిటన్‌నుండి ఇండియా ఆయుధ సహాయం స్వీకరించటాన్ని వ్యతిరేకించిన కమ్యూనిస్టులను ఆయన విమర్శించారు ప్రజలే క

బలవర్ధకాహార సరఫరాకు ప్యాకేజి పథకం

అధ్యక్ష ప్రసంగంలో డాక్టర్ తిరుమలరావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 1

దేశంలో ఇప్పుడున్న శిశుమరణాలూ, బాల మరణాలూ వారి అనారోగ్యకర పరిస్థితులూ తొలిగించేందుకు సమగ్రమైన శిశు పోషక పథకాన్ని అమలులో పెట్టాల్సిన అవసరం ఎంతో ఉన్నదని డాక్టరు తిరుమలరావు ఉద్ఘాటించారు.

ఇక్కడ అఖిలభారత శిశువైద్య నిపుణుల మహాసభకు అధ్యక్షత వహిస్తూ ప్రసూతి కేంద్రాలలోనూ బాలారోగ్య కేంద్రాలలోనూ బాలల పోషణను గూర్చి ఇప్పటికంటే ఎక్కువ సమగ్రమైన శ్రద్ధవహించాల్సి ఉన్నదని డాక్టరు తిరుమలరావు అన్నారు. భావి పౌరులుగా విజ్ఞానం పొందవలసిన బాలబాలికల ఆరోగ్యాన్ని గూర్చి మన గ్రామాలకల్లో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ రెండవ లోపల శిశువుల సంరక్షణను గూర్చి ప్రత్యేక శ్రద్ధను వహించాలి అని అన్నారు.

ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటున్నప్పటికీ మనదేశంలో శిశుమరణాలు ప్రపంచంలో కెల్లా ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాశ్చాత్య దేశాలలో ఉన్న దానికంటే మూడు రెట్లు ఉన్నాయి. భారత దేశంలో 1నుండి 4 సంవత్సరాల వయస్సులోపలి శిశు మరణాలసంఖ్య నూటికి 19 ఉన్నది. 10 వయస్సు పరిమితి శిశువుల మరణాలు 4.7 శాతం ఉన్నాయి శిశువులలో బాలామృతం అతిసారం పుష్టి ఆహారలోపం, రక్తహీనత వల్ల వ్యాపించే అంటురోగాలు అన్నగు నవి సంక్రమిస్తు ఉన్నాయి. ఇటీవలి కలరా వంటి రోగాలు కలిగించే భీభత్సం తప్పడమే లేదు. వీటన్నిటి నివారించటానికి వీలున్న దాన్నట్టి శిశువులు ఎక్కువగా పెరిగే పండ్లలోపలి వయస్సులో వారిని పోషించే విధానాలను గూర్చి జాగ్రత్తగా పథకాలను వేయవలసి యున్నది. పుట్టినదాది ఆరు సంవత్సరాలలోపలి వయస్సులోని శిశువుల పోషణనుగూర్చి శ్రద్ధ వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న "శిశుపోషణ సంఘ" మానికు పంపి పాన్న వ్యక్తి పరుస్తూ దేశంలో శిశు సంక్షేమానికై పనిచేసే ప్రభుత్వ ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల ద్వారా దీని ప్రయత్నాలను సమన్వయపరచి పూర్తి చేయాలని డాక్టరు తిరుమలరావు అన్నారు.

పాశ్చాత్య దేశాల్లో శిశు పోషణ

పాశ్చాత్య దేశాల్లో శిశువులకుబలవర్ధకాహారాన్ని అందజేసే రోగనివారణ పథకాలనుఅమలుపరచి, గర్భిణీస్త్రీలను బాలింతలను శ్రద్ధవహించి బలమైనశిశువులను పెంచగలుగుతున్నారు శిశు బాలబాలల సంఖ్యను చాలవరకు తగ్గించారు. 1-4 సంవత్సరాల నడిమి వయస్సులోగిన శిశు మరణాలను పదిరెట్లు తగ్గించగలిగారు. మనం కూడా ఈ వయస్సు పరిమితిలో శిశుమరణాలను తగ్గిస్తే తప్ప మన దీర్ఘాయుష్యాన్ని అతిశయించలేము అని మహాసభ అధ్యక్షులు అన్నారు

ప్రాచ్యదేశాల బాధలు

ఆసియాఖండంలోని వివిధ దేశాల్లో ఎన్నో సమస్యలున్నాయి; వానిలో పేదరికం అవిద్య పుష్టికర ఆహారలోపం రోగాలు అజ్ఞానం మూఢవిశ్వాసం. దొంగవైద్యం, మంత్రతంత్రాలమీద నమ్మకాలు అనేవి చాల భయంకరమైనవి. విద్యను సర్వసామాన్యంగా వ్యాపింపచేసి వయోజన అవిద్యావ్యాప్తి చేయాలనూ, బాలబాలికల దురభ్యాసాలనూ, పైన తెలిపిన విశ్వాసాలనూ రూపుమాపవచ్చు. బాలుర ఆరోగ్యాన్ని గూర్చి శ్రద్ధ వహించినట్లైతే వయోజనుల ఆరోగ్యసమస్యను కూడా పరిష్కరించవచ్చు. అందుచేత ఆరేండ్ల వయస్సులోని శిశువుల ఆరోగ్యపోషణకు పూనుకోవాలన్నది ఒక జాతీయ కార్యతగా ఏర్పడినట్టిదని డాక్టరు తిరుమలరావు వ్రాన్నారు

ఆరోగ్యరక్షణకు మార్గాలు

ఇప్పటి తరంవారి భవిష్యదారోగ్యానికి పునాదులు వేయాలంటే బాలురకు మంచి త్రాగేనీరు పుష్టికరఆహారం ఆరోగ్యకర పరిసరాలను సమకూర్చి శరీర సౌష్ఠవంగల భావ సమైక్యత ఉన్న నియమబద్ధుడయిన పౌరుడిని తయారు చేయడానికి పథకాలు రూపొందించి ఉత్పత్తి చేయడానికి ఏకైకమార్గం మన ప్రాథమిక విద్యను నేర్పించాలి ఈ శతాబ్దపు మలుపులో ఉద్దేశించిన నవసమాజ నిర్మాణం నిమిత్తమే నేటి బాలురూ భావి పౌరులూ అనా వారి కొరకు మనం ప్రణాళికలనురూపొందించు తున్నాము

పోలారిస్ క్షిపణుల ఒప్పందానికి కామన్స్ సభ ఆమోదం

లండన్ ఫిబ్రవరి 1 (ఎ యఫ్ పి)

కామన్స్ చర్చలలో పోలారిస్ క్షిపణి సహితమైన అణుశస్త్రాముల దళాన్ని ఏర్పాటుచేసుకొనే విషయంలో కెన్నెడీ మాక్మిలన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని కామన్స్‌సభ నిన్న ఆమోదించింది.

ఒప్పందాలకు అనుకూలంగా 337 వ్యతిరేకంగా 215 ఓట్లు వచ్చినవి.

ఉమ్మడి మార్కెట్ సమస్యపై డిగాల్ వైఖరి బ్రిటన్ సుమోసగించడమే

లార్డుహోమ్ విమర్శ

లండన్, ఫిబ్రవరి 1 (ప.పి)

యూరపియన్ ఉమ్మడి మార్కెట్ తమ ప్రవేశానికి అవరోధం కల్పించడం ద్వారా ఫ్రెంచి ప్రెసిడెంట్ డిగాల్ బ్రిటన్ సుమోసగించారని విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్ నిన్నరాత్రిఇక్కడ విమర్శించారు.

యూరప్ నుంచి అమెరికా సేనల ఉపసంహరణను కోరగలదని ఆలాంటి కోరికను తదితర పశ్చిమ రాజ్యాలవారు వ్యతిరేకించ గలరని ఫ్రెంచి ప్రభుత్వాధినేతకు లార్డ్‌హోమ్ టెలివిజన్ గోష్ఠిలో హెచ్చరికచేశారు

ఉమ్మడి మార్కెట్‌లోకి బ్రిటన్ ప్రవేశాన్ని ఫ్రాన్స్ అడ్డుకట్టడం ప్రెసిడెంట్ కెన్నెడీకి నికృష్టమోసాన్ని ప్రధాని కృశ్చేవ్‌కు ఎలా కలిగించినటు ఆయన పేర్కొన్నారు

ఉమ్మడి మార్కెట్‌లోకి బ్రిటన్ ప్రవేశ సమస్యను ఆరు యూరపియన్ రాజ్యాలవారు రోమ్ ఒడంబడికలో పొందు పరచుకొన్న ఆర్థిక సూత్రాల ప్రాతిపదికపైన మాత్రమే నిర్ణయించడం జరుగుతుందని చర్చల ప్రారంభానికి పూర్వం బ్రిటన్ హామీలను పొందినదని ఆయన వివరించారు

ఈ గోష్ఠిని నిర్వహించిన హెరాల్డ్ అడిగిన సూటిప్రశ్నకు సమాధానమిస్తూ డిగాల్ బిటను మోసం చేసారని లార్డుహోమ్ నిందించారు

వరంగల్‌లో అంతర రాష్ట్రీయదొంగలముఠాకు చెందిన ముగ్గురు అరెస్టు

వరంగల్ ఫిబ్రవరి 1. (పి టి ఐ)

అంతర్ రాష్ట్ర బందిపోటు దొంగల ముఠాకు చెందిన ముగ్గురు వ్యక్తులను వరంగల్ పోలీసులు అరెస్టు చేసారు

వీరిండ్లనుంచి ఇండ్లు అంగళ్లను బద్దలు కొట్టే పరికరాలు, కొన్ని ఆయుధాలు కొన్ని పెండ బంగారు ఆభరణాలు గుడ్లను స్వాధీనం చేసుకొన్నట్టు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుశీల్ కుమార్ తెలిపారు

పూనా ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు కావులలో వీరు అనేక దొంగతనాలు చేసారు దొంగతనాలలో చాలా వన్నారు ఈ విషయమై దర్యాప్తు చేసుకుంటున్నారు



శిశువైద్య నిపుణుల అఖిల భారత మహాసభకు శుక్రవారంనాడు హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో కేంద్ర ఆరోగ్యమంత్రిణి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

కొలంబో ప్రతిపాదనలపైమరికొన్ని పెకింగ్ ప్రభుత్వ స్పష్టీకరణలు

ఉభయ దేశాల మధ్య వ్యవహారాలు తొలగడానికి ఆస్కారం కలిగిస్తున్నవని శ్రీ సుబాంద్రియో ప్రకటన

సూచనలు యథాతథంగా ఆమోదిస్తేనే చర్చలు సాధ్యమని స్పష్టీకరిణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

తాను ఇండియాకు బయలు దేరడానికి ముందు కొలంబో ప్రతిపాదనలను గురించి చైనా ప్రభుత్వం అందచేసిన మరికొన్ని స్పష్టీకరణలు ముందు పరతులు లేకుండా ఈ ప్రతిపాదనలను ఉభయ పక్షాల వారు యథాతథంగా అంగీకరించడానికి ఎక్కువ ఆస్కారం కల్పిస్తున్నవని ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడు ఇక్కడ అన్నారు.

ఈ స్పష్టీకరణ వల్ల కొలంబో ప్రతిపాదనలను అంగీకరించే విషయంలో ఉభయ పక్షాల మధ్య ప్రస్తుతం ఉన్న విభేదాలు చాలా వరకు తొలగి పోగలవని కూడా శ్రీ సుబాంద్రియో వివరించారు.

కొలంబో ప్రతిపాదనలను ఇండియా చైనాలు త్వరలోనే యథాతథంగా అంగీకరించగలవనే ఆశాభావాన్ని ఇండోనీషియా విదేశాంగమంత్రి వ్యక్తం చేసారు.

ఉద్యోగుల స్థాయిలోనేమి లేక ఇతర స్థాయిలోనేమి ఏర్పడుతున్న మధ్య చర్చలు ప్రారంభం కావడానికి ముందు. కొలంబో ప్రతిపాదనలను ఉభయులూ యథాతథంగా అంగీకరించవలసిఉంటుందనికూడా శ్రీసుబాంద్రియో విస్పష్టంగా పేర్కొన్నారు.

కొలంబో ప్రతిపాదనల విషయంలో పెకింగ్ నుండి మరికొన్ని స్పష్టీకరణలు తెలుసుకోడానికి తను దౌత్యమార్గాల ద్వారా యత్నిస్తున్నానని కూడా డాక్టర్ సుబాంద్రియో తెలిపారు. కొలంబో ప్రతిపాదనలను పెకింగ్ అంగీకరించని పక్షంలో ఈ ప్రతిపాదనలు "నిష్ఫలమైనట్లే" నని కూడా ఆయన వివరించారు.

కొలంబో ప్రతిపాదనలను భారత దేశం అంగీకరించడం మీకు సంతృప్తికరంగా చేసిందా అనిప్రత్యేకా విలేకరులు ప్రశ్నించగా అవును ఈ విషయంలో అసంతృప్తికి ఆస్కారం ఎలా ఉంటుంది అని ఆయన సమాధానం చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలపై చైనా నుండి మీరు కోరుతున్న మరికొన్ని స్పష్టీకరణ స్వరూప స్వభావాలను వివరించి చెప్పగలరా అని విలేకరులు ప్రశ్నించగా అందుకు సమాధానమిస్తూ డాక్టర్ సుబాంద్రియో ఇలాఅన్నారు: చైనీయులు చైఖరి ఏమైనప్పటికి, కొలంబో ప్రతిపాదనల పాక్ష్య భాగం కాని లేక ప్రతిపాదనలను రూపొందించిన ఉద్దేశం కాని ఈ వైఖరివల్ల మారబోదు లడఖ్‌లోని నిస్సైన్యీకరణ ప్రాంతంతో ఇండియా సివిలియన్ గస్తీ స్థావరాల స్థాపనపై పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ సుబాంద్రియో సూటిగా సమాధానమివ్వలేదు

నేపాలోని భారత సేనలుమక్ మహాన్ రేఖ వరకూ పునరాక్రమించుకునే అంశంపై కూడా పత్రికా విలేఖరులు ఆయనను ప్రశ్నించారు కాని, ఆయన ఈ ప్రశ్నకు కూడా సూటిగా సమాధానం చెప్పలేదు

నిస్సైన్యీకృత కృత మండలంలో ఉభయులూ, తమ తమ సివిలిమన్ స్థావరాలను వెలకొల్పు కోవచ్చునని కొలంబో ప్రతిపాదనలలో సూచించినట్టుమాత్రమే ఆయన చెప్పారు.

యుద్ధవిరమణ రేఖను గురించిన ప్రస్తుతి మాత్రం కొలంబో ప్రతిపాదనలలో ఉన్నదని ఆయన అన్నారు. అందుచేత సైనిక సంచలనం చేయదలచినప్పుడు ఉభయ పక్షాలవారు ఈ విషయాన్ని పరస్పరం తెలుపుకో వలసి ఉంటుందని ఆయన వివరించారు.

ఈ విషయాన్ని ఒకరి కొకరు తెలియచేయడం జరగని పక్షంలో సంఘర్షణలు జరిగే ప్రమాదం పర్వడ గలదని కూడా డాక్టర్ సూబాంద్రియో వివరించారు

కొలంబో ప్రతిపాదనలను నిరాకరించాలి

జనసంఘ నాయకుడు నానాదేశముఖ్ ప్రకటన

దేరాడూన్ ఫిబ్రవరి 1 (పి. టి ఐ)

భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ నానాదేశముఖ్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ కొలంబో ప్రతిపాదనలను అంగీకరించినట్లైతే చైనా వారాక్రమించిన 14 వేల చదరపు మైళ్ల భారత భూభాగపుసమస్య చాలా క్లిష్టమైపోతుంది కాబట్టి వానిని అంగీకరించ కూడదని అన్నారు.

పరిహద్దు ప్రాంత పర్యటననుండి తిరిగివచ్చిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ కొలంబో ప్రతిపాదనల నంగీకరిస్తే ప్రజల్లో ఇప్పుడు కనబడుతున్న ఉత్సాహం అదృశ్యమై పోతుందని జనసంఘ నాయకుడన్నారు.

నేపా పరిపాలనను వేరుగా నిర్వహించకూడదనీ, దాన్ని అస్సాం రాష్ట్రంలో భాగంగా మార్చివేయాలనీ అన్నారు.

జనాభా విరళంగా ఉన్న ఈ ప్రాంతంలో దేశంలోని ఇతర భాగాలనుండి ప్రజలను రప్పించి నివాసమేర్పరచుటానికి విధంగా ప్రోత్సహించాలనీ, ఆ ప్రాంతపు జీవిత ప్రామాణాలను అభివృద్ధి పరచాలనీ అన్నారు.

టెలిఫోన్ ద్వారా అధికార పత్రాల నకళ్ళు

లండన్, ఫిబ్రవరి 1

అధికార పత్రాల నకళ్ళను టెలిఫోన్ ద్వారా కచ్చితంగా తయారు చేయడానికి ఉపయోగపడే "మఫ్స్" అనే పరికరాన్ని తయారు చేసినట్టు బ్రిటిష్ సంస్థ ఒకటి ప్రకటించినది, పత్రంలోని పదములను ప్రసారం చేయడానికి, అట్లా ప్రసారమయ్యే పదాలను స్వీకరించడానికి కూడా యీ పరికరం ఉపయోగపడుతుంది. ట్రాన్సిమీటరూ, రిసివరూ ఉంటవి. అవ రేటర్ ద్వారా రావలసిన టెలిఫోన్ సంభాషణను విలిచి ఒక బొత్తాము నొక్కి, ట్రాన్సిమీటరునూ, రిసివరునూఅయ్యాట్‌లోకి తీసుకు వస్తారు, విద్యుత్ కంపనంగల కాగితంపై పదాలను నమోదు చేస్తుంది రిసివరు. స్టైప్ చేసిన 500 పదాలను మూడు నిముషాలలో ప్రసారం చేయవచ్చు యీ పద్ధతిలో.

ఎగుమతుల అభివృద్ధికి నాణ్యమైన సరకుల ఉత్పత్తి ప్రధానం

కేంద్ర మంత్రి మనూ భాయ్‌షా వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ)

గతంలో అంతర్జాతీయ వాణిజ్య రంగంలో ఇండియాకు కల గౌరవ ప్రతిష్ఠలను పునరుద్ధరించుకోడానికై, నాణ్యమైన సరకులను ఉత్పత్తి చేయాలనే భావనను ప్రజలలో పాదుకొల్పాలని కేంద్ర మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడిక్కడ అన్నారు.

ఎగుమతుల అభివృద్ధికి సంబంధించిన సాంకేతిక సమస్యలను చర్చించే నిమిత్తం ఏర్పాటైన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మనూభాయ్ షా పై విధంగా అన్నారు.

ఉత్పత్తిలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుకొని, వాటిని పాటించడం, ఎగుమతులకు ఉద్దేశించిన దేశీయ వాడకానికి నిర్లక్ష్యంచిన ఉత్పత్తుల నాణ్యతనిశ్చ అవశ్యకతను పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు చెందిన వారంతా గుర్తించారు. పెక్కు ఉత్పత్తులనుసాణ్యం తనిశ్చ పరకం క్రిందకు, పొగాకు, ముడి ఉన్ని వత్తి, మాలుపస్త్రాలు, మిరప కాయలు, మిరియాలు వనస్పతిమాసెలు కొని రావడం జరిగిందని ఆయన అన్నారు.

సింథటిక్ మందుల ఫ్యాక్టరీ యంత్రాలు

విశాఖపట్నానికి 30 లక్షల సరుకు చేరి కొంత భాగం హైదరాబాదు తరలింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 1

సింథటిక్ మందుల కర్మాగారానికి సంబంధించిన, 30 లక్షల రూపాయల విలువగల యంత్రసామగ్రి విశాఖపట్టణం రేవుకు చేరుకున్నది.

వాటిలో కొంత భాగం అప్పుడే పనత్‌నగర్ వద్ద నున్న ఫ్యాక్టరీ స్థలికి లారీలలో రవాణాచేయడం జరిగిందని కర్మాగార నిర్వహణాధికారి శ్రీ కె విశ్రీనివాస్ తెలిపారు.

ఆయన నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, నిర్ణీత పథకాగడువు మరికొంత సామాగ్రి ఓడలలో విశాఖపట్నానికి చేరగలదని 1965 జూలైకి ఈ కర్మాగారంలో ఔషధాల ఉత్పత్తి ప్రారంభం కాగలదని అన్నారు.

సామాగ్రుల దిగుమతిలో సూటు, ఫ్యాక్టరీ నిర్మాణ నలాన్ని కలుపుతూ వేస్తున్న నిర్మిస్తున్న రైలు మార్గం యీనాటి కర్మాగారానికి సంబంధించిన యితర నిర్మాణపు పనులు చురుకుగా సాగుతున్నవని ఆయన అన్నారు

రక్షణనిధి సేకరణలో ఒత్తిడి పనికి దని శ్రీనెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

జాతీయ రక్షణనిధి సేకరణ విషయంలో పరిధిమైన ఒత్తిడి చేయరాదని యీవిషయమై అధికారులకు పదేపదే చెప్పడం జరిగిందనీ పార్లమెంటు సభ్యులు మహారాణి గాయత్రీదేవి ఉత్తరానికి యిచ్చిన సమాధానంలో ప్రధాని నెహ్రూ తెలియచేశారు.

ఒత్తిడిమూలంగా ప్రజల సహకారం దెబ్బతినగలదని కూడా శ్రీనెహ్రూ పేర్కొన్నారు.

మంత్రి గురుమూర్తి వద్దకు స్వర్ణకారుల రాయబారం

హైదరాబాదు, ఫిబ్రవరి 1 (పి టి.ఐ)

మాజీ యు. యల్. సి. శ్రీ కైలాసం, రాష్ట్ర నాయకత్వాన స్వర్ణకారుల సంఘం తరపున ఒక ప్రతినిధి వర్గం నేడు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తిని కలుసుకొని, బంగారం కంట్రోల్ నిబంధనల వల్ల తాము ఎదుర్కొంటున్న యిబ్బందులను గురించి తెలుపుతూ ఆయనకు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ఎంప్లాయిమెంటు ఎక్చేంజిలో తమ పేర్లను నమోదు చేసే విషయంలో కొన్ని సౌకర్యాలను కల్పించాలని, తమ వృత్తికి సంబంధించిన పారిశ్రామిక సంస్థలలో ఉద్యోగాలను యిచ్చే విషయంలో కూడా తమకు ప్రాధాన్యత యివ్వాలనీ వారు మంత్రికి విజ్ఞప్తి చేసారు.

చైనా దాడిపై కృశ్చేవ్ నిశిత విమర్శ

వియత్నామ్ ప్రెస్సు కథనం అభూతకల్పన అని డాంగే వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

ఇండియాపై చైనా దాడిని "హిట్లరిస్టు విధానం" "ఘోరతప్పిదం" అంటూ కృశ్చేవ్ విమర్శించినట్టుగా వియత్నామ్ ప్రెస్సు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాము వెల్లడించినట్టుగా కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తను భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ యస్.ఎ. డాంగే పేడిక్కడ ఖండించారు.

బెర్లిన్ సభలో కృశ్చేవ్ పై విధంగా చైనాను విమర్శించినట్టు బెర్లిన్‌కు నుంచి వచ్చిన ఒక వార్తను వియత్నామ్ ప్రెస్సు ప్రచురించింది. వియత్నామ్ ప్రెస్సుకు ఈ విషయాన్ని శ్రీ డాంగే తెలిపినట్టుగా పేర్కొంటూ కొన్ని పత్రికలు నిన్న చిత్రించినవి.

"ఇండియా చైనా సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కారం కావడానికి దోహద మిచ్చిందుకే సోవియట్ దేశాలుకాని, తటస్థ దేశాలు కాని పరుషమైన పదాలతో విమర్శలకు పూనుకోలేదనేది లోకవిదితం. ఈవార్త అంతా కేవలం అభూతకల్పన" అని శ్రీ డాంగే నేటి ప్రకటనలో వివరించారు.

కెనడా రక్షణ సమస్యలపై అమెరికా ప్రకటన

తమ వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమేనని డైఫెన్ బేకర్ విమర్శ

ఆటావా, ఫిబ్రవరి 1

కెనడా రక్షణ పాటవంపై అమెరికా విదేశాంగశాఖ చేసిన ప్రకటన తమదేశ వ్యవహారాలలో అనవసరంగా జోక్యం కలుగజేసుకోవడమేనని కెనడా ప్రధాని శ్రీ జాన్ డైఫెన్ బేకర్ నిన్న కామన్స్ సభలో విమర్శించారు.

రక్షణ యత్నాలను విరమించరాదు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

గోరఖ్‌పూర్, ఫిబ్రవరి 1

మన దేశంపై దండెత్తటానికి సాహసించిన దురాక్రమణ దారుని పారద్రోలేందుకుగానుపైనికంగా ఆర్థికంగా ఇండియాను తగినంతగాపటిష్టంచేసుకోవటానికై సర్వే ప్రయత్నాలపట్ల ప్రజలు అలసత్వం వహించరాదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఇక్కడ అన్నారు.

తన పర్యటన ప్రణాళికల ద్వారా వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఇండియా సాధించిన అభివృద్ధి అంతర్జాతీయ రంగంలో ఇండియాను పెరుగుతున్న గౌరవంపట్ల సూచనతో నే చైనా దురాక్రమణ జరిపిందని ఇక్కడొక భహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు

ఇండియాలోని తమ కామ్రేడులు అశాంతిని లేవదీయగలరని రష్యామద్దతు తమకు ఇస్తుందని చైనా ఆశించిందని ఆయన అన్నారు. అయితే ఇండియాలోని వారి కామ్రేడుల చైనా ఆశించినట్లు చేయకుండా, భారత ప్రభుత్వ వైఖరిని బలపరచూ తీర్మానాలుచేసారని శ్రీ సంజీవయ్య అన్నారు.

రష్యా చైనాకు మద్దతుచేయకపోవటం అటుంచి, ఇండియాకు మిగ్‌లు సరఫరా చేసిందని అన్నారు బ్రిటన్, అమెరికాలు ఇండియాకు అండగా నిలిచాయి దాదాపు 70 దేశాలు మన దేశంపై చైనా దురాక్రమణజరిపిందనిప్రకటించాయని శ్రీ సంజీవయ్య అన్నారు. ఇలా జరిగినందువల్లనే, చైనా ఏక పక్ష యుద్ధవిరమణ జరపవలసి వచ్చిందని అన్నారు చైనా దురాక్రమణ కారణంగా నెలకొన్న జాతి సమైక్యతను, ధర్మావేశాన్ని పడలిందరాదనీ ఆయన అన్నారు.

అంతకుపూర్వం కాంగ్రెస్ మహిళా సమావేశంలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ మేజర్ సైతాన్ సింగ్ మాతృదేవిని ఆదర్శంగా తీసుకోవాలని ఉద్బోధించారు. మేజర్ మరణ వార్త తల్లికి తెలియజేయగానే, తన మిగ తాముగురు కొమారులను కూడా దేశ రక్షణకై సమర్పించిందని ఆయన అన్నారు.

సమితి సాంకేతిక సహకార మండలి చైర్మన్ నేడే ఢిల్లీకి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 31 (యు. ఎన్. ఐ)

సమితి సాంకేతిక సహకార మండలి ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డెవిడ్ డిచెన్ వచ్చే శనివారం నాడు ఇక్కడకు రానున్నారు. భారత దేశంలో వారం రోజుల పాటు ఆయన పర్యటన జరుపుతారు.

సమితి సహకారం లభిస్తున్న ప్రాజెక్టుల విషయంలో మంత్రులతోటి, ఉన్నతాధికారులతోటి ఢిల్లీలో ఉండగా ఆయన చర్చలు జరుపుతారు. ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, సామాజిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కే. డే లతో కూడా ఆయన సమావేశమవుతారు.

సమితి సహాయం లభిస్తున్న ప్రాజెక్టులను సందర్శించే అవకాశాన్ని కూడా ఆయన వినియోగించుకొంటారు. కలకత్తా బొంబాయి, మద్రాస్‌లలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి.

భారత పర్యటనానంతరం వచ్చేనెల 10 వ తేదీన మద్రాస్ నుంచి ఆయన కొలంబో వెళతారని భావిస్తున్నారు.

భారతదేశంలో బ్రిటిష్ దంత వైద్యుడు

లండన్, ఫిబ్రవరి 1

బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంలో దంత శస్త్రచికిత్సా నిపుణుడు ఆచార్య మెక్ గ్రెగర్ జనవరి 28 న కలకత్తాకు వచ్చారు. కలకత్తా దంత వైద్య కళాశాలలో ఉపన్యాసాలిస్తారు బ్రిటిష్ కౌన్సిల్ ఏర్పాటుచేసినది ఈపర్యటన. ఎనిమిది వారాలు భారతదేశంలో పర్యటిస్తారు.

అల్జీరియా ప్రధాని బెన్ బెల్లా హత్యకు కుట్ర ముగ్గురు వ్యక్తులు అరెస్టు

పారిస్, ఫిబ్రవరి 1 (రాయిటర్)

అల్జీరియాప్రధాని అహ్మద్ బెన్ బెల్లాను గతనెల 17, 18 తేదీలలో హత్యచేయడానికై చేసిన కుట్రను ఫ్రెంచి అల్జీరియా గూఢచారి సంస్థకు చెందిన అధికారులు భగ్నం చేశారు అని ఫ్రాంసీసాలుర్ పత్రిక ప్రకటించింది.

ఈ సందర్భంలో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు.

అల్పిన్ ఉద్యోగుల బోనస్ వివాదం

పరిష్కారమయ్యే విధంగా చూస్తానని కార్మికమంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1

అల్పిన్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి వర్గం నేడు కార్మికమంత్రి శ్రీ గురుమూర్తిని కలుసుకున్నారు. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ అమోలక్ రామ్‌లు ఈ ప్రతినిధివర్గంలో వున్నారు 1961-62 సంవత్సరానికి అల్పిన్ ఉద్యోగులకు రావలసిన 4 నెలల బోనస్ ఇచ్చే విషయమై వర్ధిల్ల వివాదాన్ని చర్చించారు. మంత్రి వెంటనే జోక్యం కలిగించుకోవాలని అభ్యర్థించారు. జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఈ వివాదం సత్వరం పరిష్కారమయ్యే విధంగా తగు చర్యలు గైకొంటానని మంత్రి ప్రతినిధి వర్గానికి వాగ్దానం చేసారు.

బ్రిటన్ సభ్యత్వ సమస్యపై తుదినిర్ణయం జరగలేదు

తిరిగి చర్చలు జరపడానికి కొంతకాలం పట్టవచ్చునని ఉమ్మడిమార్కెట్ కమిషన్ అధ్యక్షుని ప్రకటన

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 1 (ఎ.యఫ్.పి.)

బ్రిటన్ సభ్యత్వ సమస్య తుది నిర్ణయం జరిగినట్టుగా భావించరాదని యూరప్ ఉమ్మడిమార్కెట్ కమిషన్ అధ్యక్షుడు వాల్టర్ హాల్ స్టెయిన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

అయినప్పటికీ కూడా బ్రిటన్ తో ఉమ్మడిమార్కెట్ రాజ్యాలు తిరిగి చర్చలు జరపడానికి కొంతకాలం పట్టుతుందని హాల్ స్టెయిన్ విలేఖరుల గోష్ఠిలో వివరించారు.

ఉమ్మడిమార్కెట్ సమాఖ్య కార్యకలాపాలు యథాప్రకారంగా కొనసాగేలా కట్టుదిట్టాలు చెయ్యడమే ప్రస్తుత కర్తవ్యం అనీ, అందుకై సంఘటితంగా కృషి చేయవలసిందని ఆయన ఆరు సభ్య రాజ్యాలకు విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 18 నుండి లోక్‌సభ, రాజ్యసభల సమావేశాలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

రాజ్యసభ 42 వ సమావేశం ఈ నెల 18 వ తేదీన ప్రారంభం కానున్నది. రైల్వే సాధారణ బడ్జెటుల సామాన్య పరిశీలన జరిపి మార్చి 19 వరకు వాటిలో వారాలదాకా సమావేశం వాయిదా పడుతుంది.

ఈ ఫిబ్రవరి 18 నాడే బడ్జెటు చర్చ లక్ష్యం సమావేశం కానున్న లోకసభ మాత్రం మే నెల మొదటివారం దాకా వరుసగా సమావేశం కొనసాగుతుంది

సింథటిక్ మందుల ఫ్యాక్టరీ యంత్రాలు

విశాఖపట్నానికి 30 లక్షల సరుకు చేరి కొంత భాగం హైదరాబాదు తరలింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 1

సింథటిక్ మందుల కర్మాగారానికి సంబంధించిన, 30 లక్షల రూపాయల విలువగల యంత్రసామగ్రి విశాఖపట్టణం రేవుకు చేరుకున్నది.

వాటిలో కొంత భాగం అప్పుడే పనత్‌నగర్ వద్ద నున్న ఫ్యాక్టరీ స్థలికి లారీలలో రవాణాచేయడం జరిగిందని కర్మాగార నిర్వహణాధికారి శ్రీ కె విశ్రీనివాస్ తెలిపారు.

ఆయన నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, నిర్ణీత పథకాగడువు మరికొంత సామాగ్రి ఓడలలో విశాఖపట్నానికి చేరగలదని 1965 జూలైకి ఈ కర్మాగారంలో ఔషధాల ఉత్పత్తి ప్రారంభం కాగలదని అన్నారు.

సామాగ్రుల దిగుమతిలో సూటు, ఫ్యాక్టరీ నిర్మాణ నలాన్ని కలుపుతూ వేస్తున్న నిర్మిస్తున్న రైలు మార్గం యీనాటి కర్మాగారానికి సంబంధించిన యితర నిర్మాణపు పనులు చురుకుగా సాగుతున్నవని ఆయన అన్నారు

రక్షణనిధి సేకరణలో ఒత్తిడి పనికి దని శ్రీనెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

జాతీయ రక్షణనిధి సేకరణ విషయంలో పరిధిమైన ఒత్తిడి చేయరాదని యీవిషయమై అధికారులకు పదేపదే చెప్పడం జరిగిందనీ పార్లమెంటు సభ్య

రెండేళ్లలో రాష్ట్రంలో వైద్యుల స్వయం సమృద్ధి

కపిలేశ్వరం ప్రసూతిచికిత్సాలయ ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి ఉద్ఘాటన

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 1

రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు ఇరువది నిడుమైళ్ళ దూరములో నున్న కపిలేశ్వరపురంలో ఈ నెల 29వ తేదిన "శ్రీమతి శ్రీ బలుసు రామలక్ష్మమ్మ మెటర్నిటీ హాస్పిటల్" కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

మాజీ మంత్రి శ్రీ ఎస్. వి. పి. పట్టాభిరామారావు తమ పరిచయ వాక్యాలలో ముఖ్యమంత్రిగా, పరిపక్వత కలిగిన డా॥ సంజీవరెడ్డి ప్రతిభను ప్రశంసించారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా జిల్లాలోని గ్రామాలు ఒకదానొకటి పోటీపడి నిధి వసూలు చేశారన్నారు.

సంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. పి. వి. కె. సత్యనారాయణరావు గారు ముఖ్యమంత్రిని శ్రీమతి శ్రీ బలుసు రామలక్ష్మమ్మ ప్రభుత్వ ప్రసూతి వైద్యాలయాన్ని ప్రారంభోత్సవం చేయమని కోరుతూ స్వాగత పత్రం చదివారు.

డా॥ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ గ్రామీణ ప్రజలకు ప్రసూతి వైద్యానికి అధిక ప్రయోజన కారిగాయుండి యీ ఆసుపత్రి ప్రారంభోత్సవం జరపటం ఎంతో ముదావహంగా వుందన్నారు. కపిలేశ్వరపుర జమీందారు స్వకీయ సర్వారాయుడు గారినీ, యోగ్యులయినవారి కుటుంబ సభ్యులనూ ప్రస్తుతించారు ఉదార విరాళం ఇచ్చి ఇట్టి ఆసుపత్రి నిర్మించిన శ్రీసత్యనారాయణరావును ప్రత్యేకం అభినందించారు యీ ఆసుపత్రి నిర్మాణానికి రు 55 వేలు ఖర్చయిందన్నారు.

ఆసుపత్రులే లేవనుకుంటే డాక్టర్లలోటు అందులో లేడీ డాక్టర్లలోటు చాల హెచ్చుగా వుందన్నారు. 25 సంవత్సరముల క్రితం తమ ప్రభుత్వ ప్రత్రిక జన్మించినపుడు రాయలసీమలో లేడీ డాక్టరు లేక మద్రాసు పోవలసిన ఘట్టం వివరించారు.

మన రాష్ట్రంలో 10 వైద్యకళాశాలలున్నాయి. వాటిలో 8 ఎల్లోపతివి. డాక్టర్ల కొరత తీర్చేందుకు తగినంత కృషి జరుగుతున్నదన్నారు. ఉత్తర ప్రదేశ్‌తో పోలిస్తే మన రాష్ట్రం వైద్య సహాయంలో ఎంతో ముందంజ వేస్తున్నదన్నారు.

పదేళ్ళవంతో పర్వదిన వస్తు అయినా ఏపని అయినా దీర్ఘకాలంలో సత్ఫలితాలు నివ్వగలదని తమ తమ విశ్వాసం ప్రకటించారు.

చైనాతో తలపడినతలంపుగా వచ్చిన యుద్ధపరిస్థితి వివరించి, దేశ రక్షణ కృషిలో ప్రజలు దీక్షవహించవలసిన అవసరం ప్రజల బాధ్యత వివరంగా నిశదీకరించారు రానున్న తరం వారికి ప్రయోజనకరంగా యుండే అభివృద్ధి కార్యక్రమాల మహత్తర పురోగమనాన్ని వివరించారు.

సైనిక సంపత్తి ఆయుధ సేకరణ అవసరాలను గుర్తించి సవివరంగా ప్రజలకు తెల్పారు. ప్రపంచ యుద్ధం అణుయుద్ధం వస్తే కలిగే సర్వనాశనాన్నిగురించి రష్యావంటి కమ్యూనిస్టు దేశనాయకులు భయపడుతుంటే-చైనా వాళ్ళు ప్రసంగం అంతా నాశనమైనా కొంత మంచైనా మిగిలే అవకాశం తమ విపరీత జనాభాకున్నది కనుక ప్రపంచాధిపత్యం పొందవచ్చని యుద్ధం కావాలని కోరుతున్నారు. హిమ పర్వతాలు మనవని ఉద్ఘాటించారు. అని ఎట్టి పరిస్థితులలోను వదులుకోలేమన్నారు అమరనాథ్, బదరీనాథ్ క్షేత్రాలు మనకు పవిత్రమైనవి. గుర్తుంచుకోవాలన్నారు. వాటిని సంరక్షించుకోవలసిన బాధ్యత మనదన్నారు.

బాగా తయారయి రోజుకొక దేశం అయిందిన హిట్లర్ ఏమయ్యాడో గుర్తుంచుకోమని ఉద్ఘాటించారు. చైనాతో సమానంగా మనం విమానప్రతిభ దళాలు పెంచుకోవాలంటే 4-5 వేలకోట్ల రూపాయలు కావాలన్నారు. నెహ్రూ నాయకత్వాన అరువుగా తీసుకొని యైనా పటిష్టంగా చేసే కృషి తీవ్రంగా జరుగుతోందన్నారు. వివత్కర భీషణ పరిస్థితులలో దేశం కొరకు పోరాడుతూ వున్న మన వీరుల కుటుంబాలపోషణకు గాను ప్రజలవద్ద నుంచి సేకరించే యీనిధియొక్క ప్రయోజనమన్నారు మార్చుగోదావరిలా యీ నిధి సేకరణలో ఉత్సాహంతో కృషి చేస్తున్నందుకు అధికార అనధికార ప్రముఖుల నభినందించారు.

మన రాష్ట్రజనాభా సమసరించి మనిషికొక రూపాయి చొప్పున వసూలు చేయాలని తల్పాము. ఇప్పుడు అంత ఎక్కువ వసూలయినందుకు సంతోషం వెలిబుచ్చారు

సైనికబలం ఒక్కటే దేశరక్షణకు చాలదన్నారు ఐక్యవంతమైన ప్రజాసముదాయం పంటల ఉత్పత్తిలో అభివృద్ధి అవసరం దేశరక్షణకవసరమంటూ అధికవుత్పత్తి అవశ్యకతను పొక్కి చెప్పారు.

కపిలేశ్వరపురం పంచాయితీ తరపున శ్రీ గొర్తి మల్కారావు, సమితి రక్షణ సంఘం తరపున శ్రీ నరసింహదేవర జనార్దనశాస్త్రి మండల కాంగ్రెసు తరపున శ్రీ బలును సర్వారాయుడు గారలు స్వాగతపత్రాలు సమర్పించారు

ఈ సభకు శ్రీ బిక్కిన వెంకటరత్నం శ్రీ ఉండవల్లి సత్యనారాయణరావు మొదలగు ప్రముఖులు ఎందరో హాజరయినారు.

శ్రీ ఎస్. వి. పి. వి కె సత్యనారాయణరావు గారు వందన సమర్పణ చేశారు

డాక్టర్ రాం. కె పేపా (కలెక్టరు), శ్రీ తోట రామస్వామి (జిల్లా పరిషత్ చైర్మన్) శ్రీ ఎస్. దొరై స్వామిరెడ్డి (జిల్లాప్రజా సంబంధోద్యోగి) ప్రభృతులు వెంటరాగా ముఖ్యమంత్రికి యీ క్రింది విరాళాలు సమర్పించబడ్డాయి

కొత్తపేట పంచాయితీ సమితి రు. 1 20,880 పుల్లేటికుర్రు రు. 69,181 రాజోలు రు 1 94,875, నగరం రు. 1,40 604 అల్లవరం పంచాయితీ సమితి రు. 76,697, ముమ్మిడివరం రు.73 159, భీమవల్లి రు 1 08,000, రామచంద్రపురం రు 1 20 000 రాయవరం 129 గ్రాముల బంగారం. రు. 2,05,703 అమలాపురం పురపాలక సంఘ ప్రాంతం రు 92,025 పండపేట రు. 62,000 ద్రాక్షారామం రు. 38,516 రామచంద్రపురం రైసు మిల్లర్లు రు. 42 886 తొట్లరాముడిబ్లాక్ రు. 54 484 కపిలేశ్వరపురం బ్లాకు సమితి రు 2,12 425

శ్రీమతి కంటిపూడి కమలాదేవి ముఖ్యమంత్రికి చేసిన పూలదండను వేలము వేయగా రామచంద్రపురం సమావేశంలో శ్రీ సిరిగినిడి సూర్యనారాయణ మూర్తి రు. 1116-00 లకు కొన్నారు

నియోజకవర్గాల పునర్విభజన

ముగ్గురు సభ్యులతో సంఘం నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

లోకసభకూ, రాష్ట్రాలశాసనసభలకూ జరిగే ఎన్నికలకు నియోజకవర్గాలను పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది

వారి పేర్లివి: శ్రీ కె ఎల్ కపూర్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, శ్రీ సి. పి సిన్హా, అస్సాం హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, శ్రీ కె వి కె. సుందరం, ఎలక్షను కమీషనరు (పదవిరీత్యా సభ్యులు). శ్రీ కె. ఎల్ కపూర్ ఈ సంఘానికి అధ్యక్షులు.

జనాభా లెక్కల సేకరణ పూర్తి అయిన తరువాత ప్రతి రాష్ట్రంలోనూ లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగాలని రాజ్యాంగంలో 82వ అధ్యాయం నిర్దేశిస్తోంది. అలాగే రాష్ట్ర శాసనసభల నియోజకవర్గాల పునర్విభజన జరగాలని రాజ్యాంగంలో 170(3)వ అధ్యాయం నిర్దేశిస్తోంది

పునర్విభజన సరళ చట్టాన్ని (1962) గత డిసెంబరులో పార్లమెంటు ఆమోదించింది అయితే ఈ చట్టం జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికి, నాగాలాండుకూ వర్తించదు

డిగాల్, అడినోవర్ ఒప్పందం సమితి నియయావళికి విరుద్ధం

తూర్పుజర్మనీ ప్రకటన

తూర్పుబెర్లిన్, ఫిబ్రవరి 1

ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలమధ్య ఇటీవల జరిగిన ఒప్పందం సమితి నియమావళికి పూర్తిగా విరుద్ధమైందని వివిధ జాతులమధ్య శాంతియుత అంతర్జాతీయ సహకారానికి ఈ ఒప్పందం భంగకలగచేస్తుందని, తూర్పు జర్మనీ నిన్న రాత్రి ఒక ప్రకటన చేస్తూ విమర్శించింది.

గత పన్నెండేళ్ళలో ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

2178 కోట్ల రూపాయలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ఇండియా 1961 లో చేసుకొన్న దిగుమతుల విలువలో చాదాపు సాలుగవ వంతుకు సమానంగా అమెరికా సహాయ కార్యక్రమంఉంది.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయ కార్యాలయం వారు తయారు చేసిన ఒక పత్రికాప్రకారం ఇండియాకు కిందట సంవత్సరం లభించిన దిగుమతుల సర్వేసుల విలువ 50 కోట్ల 60 లక్షలడాలర్లు (241 కోట్ల రూపాయలు) తద్విధంగా ఇండియాకు దిగుమతిఅయిన సరుకులు పారిశ్రామిక శాఖవృద్ధికి ధరల స్థిరీకరణకు కీలకపాత్ర వహించాయి.

శీఘ్రగతిని విస్తృతమౌతున్న భారత పరిశ్రమలకు యంత్రాలు రైలు ఇంజన్లు, తక్కిన రైల్వేసామగ్రి పరిశ్రమలకు ముడిపదార్థాలు, సగం పూర్తయిన వరుకలు కలిపి 99 కోట్ల 60 లక్షల రూపాయలవిలువకు దిగుమతి అయ్యాయి ఈ ధనాన్నిఅమెరికా ఎగుమతి దిగుమతుల బ్యాంకు, అమెరికా అభివృద్ధి ఋణనిధి, దాని స్థానే ఏర్పడిన అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థఇచ్చాయి. అమెరికన్ పబ్లిక్ లా 480 లోని 1 వ సైటెలు ప్రకారం ఇండియాకుసంపబడిన గోధుమ బియ్యం వస్తు ఇతర ధాన్యాదుల విలువ 109 కోట్ల 90 లక్షల రూపాయలకు కొంచెం హెచ్చు అమెరికాపబ్లిక్ లా 480లోని2వ 3వ సైటెలు ప్రకారం అమెరికా పాలపొడి, వనస్పతి, గోధుమ, బియ్యం మొక్కజొన్నలను 25కోట్ల 50లక్షల రూపాయల మేరకు విరాళమిచ్చింది. ఇది ముఖ్యంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాలకు తోడ్పడానికి ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమాలవల్ల ప్రస్తుతంలో 25ల క్షలమంది పిల్లలకు ప్రయోజనం కలుగుతుంది.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థవారి సాంకేతిక సహకార కార్యక్రమంకింద ఖర్చుపెట్టిన 5 కోట్ల 80 లక్షల రూపాయలతో అధికభాగం మలేరియా నిర్మూలన కార్యక్రమానికి వైద్య వ్యవసాయ, పెట్రోలియం రంగాలలో సరకులను, సర్వీసులను సప్లయి చేయడానికి ఖర్చయింది.

ఇండియాకు, అమెరికా ఆర్థికసహాయాన్ని చేసేకార్యక్రమాన్ని 1951లో ప్రారంభించింది. అప్పటినుంచి సరకులు, సర్వీసులు కలిపి 1329కోట్ల రూపాయల మేరకు ఇండియాకులభించాయి. దానికి తోడు, ఇంతవరకు ఇండియా అమెరికాలమధ్య ఇంత వరకు జరిగిన ఒడంబడికల ప్రకారం భవిష్యత్తులో అమెరికా 849 కోట్ల రూపాయల సహాయాన్ని అందజేయాలి. ఇప్పటికున్న ప్రకారం మొత్తం అన్ని పద్దులకింద 2178 కోట్ల రూపాయల సహాయాన్ని చేయడానికి అమెరికా ఒప్పుకొన్నది.

అమెరికాతో చేసుకొన్న ఒడంబడికల ననుసరించి గత 12 సంవత్సరాలలో ఇండియాకు 1 కోటి 93 లక్షల టన్నుల గోధుమ, పిండి, 840000 టన్నుల బియ్యం, 619000 టన్నుల జొన్నలు మొదలైనవి 14 లక్షలకు అమెరికన్ బేళ్ళ ప్రత్తి, 6240 టన్నుల పొగాకు, 3008 టన్నుల సోయాబీన్ నూనె 21000 టన్నుల పాలపొడి లభించాయి. దీనికి తోడు, 83 కోట్ల రూపాయల మేరకు అమెరికా వ్యవసాయ సరకులు సప్లయి చేసింది.

పైన తెల్పిన పన్నెండు సంవత్సరాలలో అమెరికా సప్లయి చేసిన సరకులు వాటి విలువలు ఇవి.

పరిశ్రమలకు యంత్రాలు, పనిముట్లు, ముడిపదార్థాలు (రూపాయలు కొట్లలో) 118; ఇండియన్ రైల్వేలకు రైల్వే ఇంజను, తదితర సామగ్రి 106, ఉక్కు 65 మలేరియా నిర్మూలన కార్యక్రమంతో సహా ఆరోగ్య కార్యక్రమాలు 46 ఎలక్ట్రికల్ యంత్రాలు. తీగలు మొదలైనవి 37, వ్యవసాయం, కమ్యూనిటీ డెవలప్ మెంటు, మత్స్య పరిశ్రమ మొదలైన వాటికి 21 రోడ్డు రవాణా సామగ్రి 18, ఎరువులు 17, వ్యవసాయం, పెట్రోలియం. వైద్యం మొదలైన విద్యా కార్యక్రమాలు 12 పరిశ్రమలు 12 ఇండియాకు బోయింగ్ జెట్ విమానాలతో సహా పౌర ప్రయాణికవిమానాలకు సామగ్రి 7,

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయ సంస్థవారు సహాయపడిన పెద్ద ప్రాజెక్టులలో ఒకటి మలేరియా నిర్మూలన కార్యక్రమం. ఇండియా ఆరోగ్య సమస్యలలో కల్లా అతి ఉపద్రవకరంగా ఉన్న ఈ మలేరియా నిర్మూలన కార్యక్రమం పూర్తిగా విజయవంతమైంది ఇందుకు ఉపయోగించిన క్రిమిఘ్నులు, ఔషధాలలో అధికభాగాన్ని అమెరికా సప్లయి చేసింది,

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మాతన వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయాల స్థాపనకు, వైద్య నర్సింగు విద్యల విస్తృతికి కూడా చాలా సహాయ పడ్డారు, ఆ సంస్థవారు ఇండియాకు తీసుకు వచ్చిన అనేకమంది సాంకేతిక నిపుణులు పరిశ్రమల, పంటల అభివృద్ధికి సహాయపడుతున్నారు. మొత్తం మీద అమెరికన్ వైద్యులు, ఇంజనీర్లు, తదితర నిపుణులు కలిసి మొత్తం 900 మంది 1951నుంచి ఇండియాకు సేవ చేశారు. 3300 మందికి పైగా భారతీయులు విదేశాలలో ఉన్నత శిక్షణ పొందడానికి అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థవారు తోడ్పడ్డారు.

నిల్వ సౌకర్యాలు అమ్మకాల పెరుగుదల

ఇండియన్ ఆయిల్ కంపెనీ నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1.

బొంబాయి, కొచ్చిన్, విశాఖపట్టణాలలోని రక్షణ స్థావరాలను పొందటానికితోడు ప్రభుత్వానికి చెందిన భారతీయ నూనెకంపెనీ కండలా, బొంబాయి, కొచ్చిన్, కలకత్తా, నిరిగురిలో తన స్వంత స్థావరాలను నిర్మించిందని, 1961-62 సంవత్సరానికి చెందిన ఆ కంపెనీ తృతీయ వార్షిక నివేదికలో తెలుపబడింది.

ప్రధాన రేవులలో 1,11,000 టన్నులు నూనెను నిల్వచేయటానికి వీలుగా తగు గిడ్డంగి నిర్మాణాలు జరిగాయి ఈ విషయంలో 1,85,000 టన్నుల నూనె నిల్వలను లక్ష్యంగా పుంచుకున్నారు. పంచవత్సరాంతానికి దేశంలో 27 డిపోలలో నూనె అమ్మకం కొనసాగుతున్నది

స్థావరాలు డిపోల నిర్మాణ విషయంలో ఎలుకలకాలైన కష్టాలు యెదురైనప్పటికి ఈ కంపెనీ తీరసనాయిలు విషయంలో 93 శాతంవరకు, హైస్పీడ్ డీసెల్ నూనె విషయంలో 92 శాతం వరకు తన లక్ష్యాలను పూర్తిచేయకలిగింది.

అమ్మకాలు

ప్రస్తుతం సమీక్షించబడుతున్న సంవత్సరంలో ఈ కంపెనీ 61 675 కిలోలీటర్ల హెచ్. ఎస్. డి.ని అమ్మింది 1961 మార్చి 31 తో అంతమైన సంవత్సరంలో ఈ కంపెనీ 10 087 కిలోలీటర్ల హెచ్. ఎస్. డి. ని మాత్రమే విక్రయించగలిగింది ఈ విషయంలో ఈయేడు విక్రయాలు క్రిందటి సంవత్సరంకంటే 518 శాతం పెరిగాయి.

సహకార సంఘాలు, హిందుస్తాన్ ఆర్గనైజర్సు ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ కంపెనీ 1,45,789 కిలోలీటర్ల మంచి రకపు కిరసనాయిలును విక్రయించింది. 1961 మార్చి 31 తో అంతమైన సంవత్సరంలో 22 257 కిలోలీటర్లు నూనె మాత్రమే అమ్మబడింది. క్రిందటి సంవత్సరంకన్న ఈ యేడు అమ్మకాలు 568 శాతం పెరిగాయి.

దిగుమతులు

ఈ సంవత్సరం ఈ కంపెనీకొరకు 20 టాంకర్లు రష్యా నుండి వచ్చాయి 1960-61 లో 3 టాంకర్లు మాత్రమే వచ్చాయి 1960-61కన్న ఈసంవత్సరం హెచ్ ఎస్.డి 4 1/2 రేట్లు అధికంగాను, మంచిరకపు కిరసనాయిలు 51 శాతం రేట్లు అధికంగాను లభించింది

భారతీయ నూనెకంపెనీ పి. ఒ. ఎల్‌ను సంప్రదాయసిద్ధమైన ప్రాంతాల నుండి గాక యితరత్రా తక్కువధరకు రూపాయలలో డబ్బును చెల్లించే పద్ధతిన దిగుమతి చేసుకోవటంవలన దిగుమతి ఖర్చులు తగ్గటం, విదేశమారకం నిలవకావటం జరిగింది

కందెన తైలాలు

రుమేనియానుండి యాస్ఫిల్ అయిల్ ట్రాన్స్‌ఫార్మర్ అయిలు ను దిగుమతి చేసుకోటానికి 1962 మే నెలలో ఒక ఒప్పందం జరిగింది. ఉత్తమ కందెన నూనెలను దిగుమతి చేసుకోటానికి కందెన నూనెను కలిపే యంత్రాన్ని యేర్పాటు చేయటానికి చర్చలు జరుగుతున్నాయి

పంపిణీ పరికరాలు

భారతప్రభుత్వం. ఇటలీలోని ఇ. ఎన్. ఐ. తో యేర్పాటు చేసుకున్న ఒప్పందం ప్రకారం భారతీయ నూనె కంపెనీ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌ను సీసాలలో ఎక్కించి వాటిని పంపిణీ చేయటం, పంపిణీ పరికరాలను సరఫరాచేసే బాధ్యతను నిర్వహించవలసి వున్నది

ఈ కంపెనీకి చెందిన ముగ్గురు అధికారులతో కూడిన ప్రతినిధివర్గం ఒకటి ఇ ఎన్. ఐ ప్రతినిధులతో ఈ పథకాలను చర్చించటానికి 1962 మార్చిలో ఇటలీ వెళ్లింది.

కుష్ఠు నివారణ దినోత్సవం

రాజకుమారి అమృతకౌర్ రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 31

ప్రపంచ కుష్ఠు నివారణ దినోత్సవ సందర్భంగా శ్రీమతి రాజకుమారి అమృత కౌర్ ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం ద్వారా నేటిరాత్రి చేసిన రేడియో ప్రసంగంలో ఇలావుంది:—

పూజ్యబాపుజీ వీర మరణం పొందిన రోజున అనగా జనవరి 30న ఇండియాలోమనం ప్రపంచ కుష్ఠునివారణ దినోత్సవం జరుపుకుంటున్నాము దుస్సహమైన యాతన ఎదురైనప్పుడు అంతఃకరణలోకి దృష్టి సారించి బాధా దష్టమానవాళికం జీవితాన్ని మెరుగు పరచడానికి ఏమిచేయగలమో ఎవరికివారు ఆలోచించుకోవాలని మహాత్మా గాంధీ ఉద్బోధించారు.

ప్రపంచంలో లక్షలాది కుష్ఠువ్యాధి పీడితులకు మనసహాయ సానుభూతులు అందజేయాలన్న విషయాన్ని జ్ఞాపకం చేయడంకోసం ఈ కరుణామూర్తియైన కౌంట్ రావూల్ ఫాలెర్ ప్రపంచ కుష్ఠు నివారణ దినోత్సవాన్ని ప్రారంభించారు. నిజంగా ఈవ్యాధి నిర్మూలన ప్రపంచానికంతకీ సంబంధించిన సమస్య. మిత్రదేశాలలో ప్రజలవద్ద సేకరించిన విరాళాలతో ఈ సదేశంలో కుష్ఠు నివారణ పథకాలను నిర్వహించడానికి కొన్ని యూరోపియన్ దేశాలనుంచి ఇటీవల అనేక వైద్యబృందాలు వచ్చాయి మద్రాసు రాష్ట్రంలో పనిచేస్తున్న బెల్జియన్ బృందం, జర్మనీ బృందం స్వీడిష్ రెడ్ క్రాస్ బృందం, ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న డేనిష్‌బృందం ఈవ్యాధి నివారణకు ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నాయి ఈ దశాల కృషిచూసి ఇతర దేశాలనుంచి కూడా మనదేశానికి ఈ వ్యాధినివారణ నిమిత్తం వైద్యులు, నర్సుల బృందాలు రాగలవని ఆశిస్తున్నాను. వీరికృషివల్ల అంతర్జాతీయ సామరస్యంకూడా పెంపొందగలదు.

ఈనాడు కుష్ఠువ్యాధిని ఆవరించివున్న విషాదచ్ఛాయలు చాలవరకు తొలగిపోయాయి. ఈ వ్యాధిని గురించి కొత్త దృక్పథం ఏర్పడింది. కుష్ఠువ్యాధికి కారకమైన క్రిమిని 1872లో కనిపెట్టారు. అనేక ఇతర వ్యాధులలాగానే కుష్ఠువ్యాధికూడా అంటు జాడ్యమం అది ఆనువంశికంగా సంక్రమించే రోగనికాదనీ అప్పుడే నిరూపితమైంది. ఆ తరువాత జరిగిన పరిశోధనలవల్ల ఈ కుష్ఠువ్యాధి అనేక ఇతర రోగాల అంతగా అంటు జాడ్యం కాదనికూడా తేలింది.

పోతే పెద్దలకంటే పిల్లలకు ఈ అబ్బు ఎక్కువ తేలికగా అంటుతుంది. ఈ పరిశోధనల ఫలితంగా ఈవ్యాధిని గురించి ఎక్కువ హేతుకరం, సమంజసం అయిన పైఖరి అవలంబించడానికి వీలైంది. శస్త్ర చికిత్సలవల్ల ఇతర వైద్య ప్రక్రియలవల్ల అంగవైకల్యాన్ని కూడా నివారించడానికి వీలవుతుందని వెల్లూరులో డాక్టర్ పాల్ బ్రాండ్. అతని సహచరులూ చేసిన కృషివల్ల తేలింది. కుష్ఠు వ్యాధి నివారణ కృషి ఇదివరలో కొద్దిమంది నిస్వార్థ సేవకులు మాత్రమే నిర్వహిస్తూ ఉండేవారు: ఇప్పుడు వైద్యులూ, సంఘసేవకులూఅదిమామూలుగానిర్వర్తించ వలసిన కర్తవ్యంగా పరిగణించబడుతోంది ఈ మార్పును ప్రోత్సహించి ఈ కృషిని సాధారణ ఆరోగ్య కార్యాక్రమాలతో సమన్వయపరచాల్సి వుంటుంది.

ప్రపంచంలోవున్న ఒక కోటి ఇరవై లక్షల మంది కుష్ఠు వ్యాధి పీడితుల లోనూ మనమారు 20 లక్షల మంది ఇండియాలో ఉన్నారు. ఇదిచాలా విపరీతమైన సంఖ్య అయినా, వీరిలో మనమారు 20 శాతం మంది రోగులు మంచి మాత్రమే ఇతరులకు ఈ వ్యాధి అంటే ప్రమాదంవుంది. దేశంలో కుష్ఠు వ్యాధిని నివారించడానికి వ్యాధి గ్రస్తులకు తగిన చికిత్సచేసి పునరావాసం కల్పించడానికి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

హాన్సెన్ వ్యాధి అనే ఈ కుష్ఠు వ్యాధిని గురించి అసలు విషయాలు తెలుసుకొని ఈ రోగులపట్ల తగిన పాలుభూతి, శ్రద్ధ ప్రదర్శించ వలసిందని, కుష్ఠువ్యాధిని నిర్మూలించడానికి ప్రభుత్వమూ, స్వచ్ఛంద సంస్థలూ చేస్తున్న కృషిలో తోడ్పడ వలసిందనీ, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అసలు కుష్ఠు అనే మాట వినులు హాన్సెన్ వ్యాధిలో మాటవాడితే ఎక్కువ బాగుంటుంది. మనుష్యులు లోపమ్యే అనేక ఇతర వ్యాధులవంటిదే ఈ కుష్ఠు వ్యాధి కూడాను. ఈ వ్యాధి పరిష్కారమైన చికిత్స చేస్తే నయమవుతుందనీ ఈవ్యాధివచ్చిన వారికి సమాజం ఎలాంటి కళంకం ఆపాదించరాదని గ్రహించి దినిపట్ల ప్రజలు ఒక కొత్త దృక్పథాన్ని అలవరచుకోవడం అవసరం.

కార్మిక సహకార నిర్మాణ సంఘాలు

లక్నోలో చర్చాగోష్ఠి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

లక్నోలో ఫిబ్రవరి 11, 12 తేదీలలో జరుగనున్న రాష్ట్ర సహకార శాఖ మంత్రుల సమావేశంలో, కార్మిక సహకార నిర్మాణసంఘాల యేర్పాటుకు తీసుకోవలసిన చర్యలనుగురించి చర్చిస్తారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఈ కార్మిక సహకారసంఘాల యేర్పాటుకు ఎక్కువ ప్రాముఖ్య మివ్వబడింది వీటి యేర్పాటుమూలకంగా కార్మికులకు ఉద్యోగ సౌకర్యాలు అధికమౌతాయి. వారికి నిరంతరము ఉద్యోగం లభిస్తుంది. అంతేగాక ప్రభుత్వ నిర్మాణ కార్యకలాపాలు తక్కువ ఖర్చుతో కొనసాగటానికి వీలౌతుంది. 1962 సెప్టెంబరులో వాగపూరులో అఖిలభారత గోష్ఠి ఒకటి జరిగింది. ఆ గోష్ఠిలో చేయబడిన సిఫారసులను ఆధారం చేసుకొని భారత ప్రభుత్వం 1963-64 సంవత్సరానికి ఈ సంఘాలకు అధిక సహాయాన్ని సమకూర్చింది. 1963-64 లో జరిగిన అభివృద్ధివిలట్టి ఆ తర్వాత పరిస్థితిని పునర్విమర్శన చేయటం జరుగుతుంది.

కార్మిక సహకార సంఘాలను అభివృద్ధి పరచటలో తగు పథకాలు. కార్యక్రమాలను ప్రభుత్వం రూపొందించుటకు సలహాలివ్వటానికై ఒక సలహా సంఘాన్ని యేర్పాటు చేయాలని వాగపూర్‌లో జరిగిన గోష్ఠిలో సిఫారసు చేయబడింది ఈ లక్నో సమావేశంలో ఆ విషయం చర్చించబడుతుంది. అంతేగాక 1963-64 లో రాష్ట్రాలు అనుసరించవలసిన కార్యక్రమంగూడా దీనిలో చర్చిస్తారు.

శ్రీకాకుళం జిల్లాలో ఎ.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య పర్యటన

ఫిబ్రవరి 7 నుండి 10 వరకు

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటరావు ఫిబ్రవరి 7 నుండి 10వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తారు. ఈ పర్యటన సందర్భంలో వారు సాలూర్, బొబ్బిలి, పాలకొండ పార్వతీపురం, శ్రీకాకుళం మొదలగు పట్టణాలలో బహిరంగ సభలలో పాల్గొంటారు.

కొలంబో ప్రతిపాదనలపై పెకింగ్ "తిరోగమనం"

శాంతియుత చర్చలపై చైనా ఉపేక్షా భావాన్ని ప్రదర్శిస్తున్నదని మనిలా దినపత్రిక వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

"పీపుల్సు హెరాల్డు" అన్నమనిలా దినపత్రిక "పెకింగ్ తిరోగమనం" అన్న సంపాదకీయంలో కొలంబో ప్రతిపాదనలపై పెకింగ్ వెలిబుచ్చుతున్న భావాలు ఆ దేశంవాటిని "దాదాపుగా తిరస్కరించి"నట్లే సూచిస్తుందని వ్రాసింది.

ఆపత్రికా యిలా యిలావ్రాసింది: "చైనా చర్యల ప్రాముఖ్యం వాటి ప్రతిఫలాలనుగ్రహించాలంటేకొలంబో సమావేశపు ప్రారంభాన్ని గురించి తెలుసుకోవలసివుంటుంది. ఆరంభంనుంచీ ఈ సమావేశానికి చైనా ఆశీర్వాదాలు వున్నట్లు తోస్తుంది. ఈ విషయంలో భారతదేశం కడు జాగ్రత్తగా నడుచుకున్నది. ఈ సమావేశం అంతమయిందో లేదో పెకింగ్ ప్రభుత్వం అవి అనుకూలమైన ప్రతిపాదనలని వివరించి భారత దేశంగూడా అట్టి ప్రకటన చేయాలని తమ వార్తా సమాచారాలలో తెలిపింది. ఈలోగా భారతదేశం ఆ ప్రతిపాదనల అధికార పాఠం కొరకు వేచివుంది.

"కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను దాదాపు తిరస్కరిస్తూ కమ్యూనిస్టు చైనా యిటీవల జాగ్రత్తగా ఒక ప్రకటన చేసింది. భారత ప్రభుత్వం ఆ ప్రతిపాదనలకు సముఖంగా లేకపోవటమే ఈ మార్పుకు కారణమని చైనా కమ్యూనిస్టు పత్రిక "కుంగ్ పావో" సూచించింది.

చైనా-ఇండియా పరిహద్దు సమస్యపై శాంతియుత పంథ్రదించిన పెకింగ్ ఎన్నడూ సముఖంగా లేదని ఈ సూచనలు అనుమానాలను రేకెత్తిస్తాయి. భారత ప్రభుత్వానికి గూడా అనుమాన పడటానికి యిప్పుడు తగిన కారణాలున్నాయి. ఇండియా ఈ ప్రతిపాదనలను సముఖంగా లేదని పెకింగ్ రేడియో, పత్రికలు చేస్తున్న ప్రసారాలు, ప్రటకనలు చైనా "తిరోగమనాన్ని" సమర్థించుకోటానికే ఉద్దేశింపబడినవని తలంచవచ్చు.

"తగాదా ప్రాంతాలనుండి సైన్యాలమతరలిపానని చైనా పలుమార్లువాగ్దానంచేసినప్పటికీ ఆ దేశం అట్టిస్థలాలలో ఈ సేనా దళాలను వుంచటం చైనా ఎట్టి మోసానికి ద్రోహానికి ఒడిగట్టిందీ సూచిస్తుంది "

బాన్స్‌వాడ తాలూకాలో దళపతుల శిక్షణ తరగతులు

44 మందికి సర్టిఫికెట్ల బహూకృతి

నిజామాబాదు, ఫిబ్రవరి 1

బాన్స్‌వాడా కమ్యూనిటీ కేంద్రం బ్లాక్ స్థాయిలో దళపతుల శిక్షణ తరగతులు నిర్వహింపబడినవి. 44 మంది దళపతులు ఎన్నుకోబడ్డారు. జిల్లా అధికారులందరూ తమకు సంబంధించిన విషయాలపై ఉపన్యాసాలిచ్చారు. బాన్స్‌వాడా పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు వ్యాయామ శిక్షణ తరగతులను నిర్వహించారు.

దళపతుల విధులను గ్రామీణ వాలంటీర్ దళ ప్రాముఖ్యాన్ని బోధన్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్

ఏప్రిల్ నాటికిరూర్కేలా దుర్గాపూర్ ఫ్యాక్టరీలలో పూర్తిశక్తితో ఉత్పత్తి

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

అహమ్మదాబాదు. ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.) ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికల్లా ప్రభుత్వ రంగంలో నిర్వహిస్తున్న దుర్గాపూర్, రూర్కేలా, ఉక్కు కర్మాగారాలు నూటికి నూరు పాళ్ళ ఉత్పత్తిని చేసేస్థాయికి చేరుకోగలవని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆయన నేటి సాయంత్రం ఇక్కడ గుజరాత్ వాణిజ్య మండలిలో ప్రసంగిస్తూ భిలాయ్ ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి ఈ వరికే నూరు శాతంకుమించి పోయిందని ప్రస్తుతం 90 శాతంస్థాయికి చేరుకున్న రూర్కేలా, దుర్గాపూర్ కర్మాగారాల ఉత్పత్తి కూడా ఈ ఆర్థిక సంవత్సర ప్రారంభంలోనే నూరు శాతంకు చేరుకోగలదని శాముదృఢంగా విశ్వసిస్తున్నామని అన్నారు.

ముందుగా సుబ్రహ్మణ్యం ఇక్కడిఉక్కు ఇనుము వ్యాపారస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉక్కు ఇనుము వస్తువుల పంపిణీ ఏర్పాట్లను కట్టుదిట్టం చేయగలమని అన్నారు.

ఉక్కు ఇనుము పంపిణీపద్ధతిపై పరిశీలనజరిపిన రాజ్ కమిటీ. నివేదిక అందినతరువాత దానిపై వివిధ అభిప్రాయాలను పేకరించిన అనంతరం తుదినిర్ణయాన్ని గైకొనటం జరుగుతుందని ఈ విషయంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించటానికి ఈ నివేదిక సహాయకారిగా ఉండగలదని శాము ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

వాణిజ్యమండలిలో చేసిన ప్రసంగంలో దుక్క ఇనుము నిమిత్తయదార్థు ఎదుర్కొంటున్న యిబ్బందులను గురించి ఆయన ప్రస్తావిస్తూ లక్షటన్నుల ఉత్పాదక శక్తిమేరకు దుక్క ఇనుమును ఉత్పత్తి చేసేందు కై ప్రైవేటు రంగంలోని 12 ఫ్యాక్టరీలకు ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేసిందని అన్నారు.

చిన్నచిన్న పారిశ్రామిక సంస్థలలో కూడా దుక్క ఇనుమును తయారుచేసే అవకాశాలను గురించి కూడా పరిశీలిస్తున్నామని అన్నారు.

సాధ్యమైనంత త్వరలో, దుక్కు ఇనుము కొంతను ఎదుర్కొనేందుకై, ప్రత్యామ్నాయ పద్ధతులనుగురించి కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్రమంత్రి అన్నారు.

ప్రత్యేక తరగతికి చెందిన ఉక్కును గురించి ఉదహరిస్తూ, దీనికిసంధించిన పథకాలను అమలు జరపకుండాఉన్నాయా అనుమతిపొందిన ఫ్యాక్టరీల యజమానులకు నోటీసులను జారీ చేయడం జరిగిందని అన్నారు.

నిర్దేశించిన మేరకు, అనుమతిపొందిన ఈ పారిశ్రామికులు ఉక్కును ఉత్పత్తి చేయడంలేదని. వారెంత పెద్ద సంస్థలకు చెందినవారైనప్పటికీ. ఈ విధమైన నిర్లక్ష్య ధోరణులను ప్రభుత్వంసహించి ఊరుకోబోదని ఆయన అన్నారు.

మైసూర్ రాష్ట్రంలో ఉన్న భద్రావతి ఇనుము, ఉక్కు, కర్మాగారాన్ని ప్రత్యేక మిశ్రమ లోహం ఉక్కు కర్మాగారంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

దుర్గాపూర్ వద్ద నున్న మిశ్రమ లోహం ఉక్కు ఫ్యాక్టరీ, మూడవ ప్రణాళికాంతానికి ముందే ఉత్పత్తిని ప్రారంభించగలదని ఆయన అన్నారు.

మల్కాజిగిరిలో కలరా పల్ల ఇద్దరి మరణం

హైద్రాబాదు ఫిబ్రవరి 1

మల్కాజిగిరి ప్రాంతంలో కలరా వ్యాధి వ్యాపించిన కారణంగా ఇద్దరు మరణించారు. మరోకరిపరిస్థితి ప్రమాదకరంగాఉంది.

మెదక్ జిల్లాలోని కొమరవెల్లి జాతరకు వెళ్ళి తిరిగివచ్చిన గ్రామస్తులవల్ల ఈ వ్యాధి ఇక్కడ వ్యాపించిందని అధికారులు తెలిపారు.

మల్కాజిగిరిలోని హరిజన బస్తీలో ఈ వ్యాధి ఉధృతంగా ఉంది.

గ్రామ పంచాయతీ అధికారులు జిల్లా వైద్యశాఖాధికారుల సహాయంతో కలరా వ్యాధి నిరోధక చర్యలను ప్రారంభించారు.

ఇతర చోట్లకు కలరావ్యాధి వ్యాపించకుండా పెద్దఎత్తున ప్రజలకు కలరా ఇంజక్షన్లు చేసారు.

మూడున్నర కోట్లనిధి వసూలుకాగా నగరానికి ముఖ్యమంత్రి తిరిగిరాక

హైదరాబాదు, ఫిబ్రవరి 1 (ఎ.యస్.యస్.)

జాతీయ రక్షణనిధి సేకరణలో, రాష్ట్రం అనుకొన్న ప్రకారం మూడున్నరకోటరూపాయల లక్ష్యాన్ని అధిగమించిందని ఆంధ్రప్రాంతంలో ఇటీవల పర్యటించి నేడు నగరానికి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ యస్ సంజీవరెడ్డి అన్నారు.

ఆయన ఇక్కడకు వచ్చిన వెంటనే అఖిల భారత శిశువైద్యుల సదస్సులో ప్రసంగించారు.

రక్షణనిధికి విరాళాలను యిచ్చిన దాతలను ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి ప్రజలను ఆయన అభినందించారు.

వచ్చే నెలాఖరులోగా, రక్షణనిధికి మరికొంత మొత్తాలను సేకరించగలమని శాముశిస్తున్నామని అన్నారు.

కెనడా ప్రజలకు రస్క్ క్షమాపణలు

వాషింగ్ టన్, ఫిబ్రవరి 1 (రాయిటర్)

కెనడా దళాలకు అణ్వాయుధాలు ఇచ్చే విషయంపై అమెరికా ఉపయోగించిన పరజాలం పరైనా అభ్యంతరకరంగా ఉన్నపక్షంలో కెనడాప్రజలందరికీ క్షమాపణలుచెప్పుకొంటున్నానని అమెరికా విదేశాంగకార్యదర్శి డీన్ రస్క్ నేడు అన్నారు,

నగరానికిశీఘ్రజగ్జీవన్ రామ్ రాక

హైదరాబాదు, ఫిబ్రవరి 1

కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల శాఖామంత్రి శ్రీ జగ్జీవన్ రామ్ ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 9-25 గం.లకు ఢిల్లీ నుంచి విమానంలో హైదరాబాదుకు వస్తారు, 4వ తేదీ రాత్రి 8-05 గం.లకు ఢిల్లీకి బయలుదేరుతారు ఆయన నగరంలో లేక్ వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు.

నెహ్రూ నాయకత్వం చెక్కుచెదరలేదు

చైనా దురాక్రమణ పరిణామాలపై అమెరికాలో భారత రాయబారి ఉద్ఘాటన

న్యూయార్క్ ఫిబ్రవరి 1 (రాయిటర్)

ఇండియా సరిహద్దు ప్రాంతంలోకి చైనీయులు దురాక్రమణ సాగిస్తూ చొచ్చుకొని వచ్చినందువల్ల ఏర్పడిన అసంతృప్తి కారణంగా ప్రధాని నెహ్రూ నాయకత్వానికి ప్రమాదమేమీ ఏర్పడలేదని అమెరికాలో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ ఇక్కడ అన్నారు.

మా అందరి విశ్వాసమూ చూరగొన్న ఏకైక నాయకుడు ప్రధాని ఒక్కడే అని శ్రీ బి కె. నెహ్రూ ఇవాళ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అన్నారు

ప్రధాని మాటలనే ప్రస్తుతే లేదని కూడా ఆయన అన్నారు.

శ్రీ బి. కె. నెహ్రూ రెండువారాల పాటు ఢిల్లీలో గడిపి ఇటీవలనే ఇక్కడికి తిరిగి వచ్చారు.

ప్రధాని మంచి హుషారుగా ఉన్నారని, ఇటీవల ఆయన పైన బాధ్యతల భారం ఎక్కువైనందువల్ల ఆయన ఒకోగ్యం కొంచెం దెబ్బతిన్నదని వెలువడిన వత్తిళ్ళా వార్తలు నిజంకావని ఆయనపూర్తిగాకోలుకున్నారని తనపై గల బాధ్యతలన్నిటిని నిర్వర్తించగలనికి మంచి ఉత్సాహంతో ఉన్నారని భారత రాయభారం అన్నారు.

ప్రధాని నెహ్రూబలం ఈ మధ్య కొంత వన్నగిల్లిందన్న వార్తలు నిజమేనా అని ప్రశ్నించగా వాటిలోటంటి సూచన తేమి కన్పించలేదని, నహజమైన అలసటప్తి ఉన్నమాట నిజమే కాని ప్రధాని మాటలని ఎవరూ కోరటం లేదని ఆయన అన్నారు.

రక్షణమంత్రిని మార్చాలని ప్రజలు కోరారు, మార్చివేయటం జరిగింది.

మాకందరికీ సంపూర్ణమైన విశ్వాసం ఉన్న ఏకైక నాయకుడు నెహ్రూయే కాబట్టి ప్రధాని మాటలన్న ప్రస్తే లేదుఅన్నారాయన.

ఈ నెల 18న పార్లమెంటు సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ఈ నెల 18న రాజ్యసభ లోకసభ సమావేశాలు ప్రారంభమవుతాయి రైల్వే, సాధారణ బడ్జెట్లపై చర్చజరిగిన పిదప రాజ్యసభ 19వ తేదీ నుండి నాలుగు వారాలపాటు వాయిదా పడుతుంది

లోకసభ సమావేశాలు మాత్రం మే నెల మొదటి వారంవరకు కొనసాగుతాయి.

పూనాసైనికి ఆస్పత్రికి గాయపడ్డ జవాన్ల పయనం

బొంబాయి రైలు స్టేషన్‌లో ముఖ్యమంత్రి కన్నంవార్ పలకరింపుల పరామర్శ

బొంబాయి. ఫిబ్రవరి1 యు యస్.ఐ.) యుద్ధరంగంలో గాయాలు తగిలిన సైనికుల బృందం ఢిల్లీనుండి నేటి మధ్యాహ్నం బొంబాయి మీదుగా పూనా సైనిక ఆస్పత్రికి బయల్దేరింది

రైలు స్టేషన్‌లో వారిని కలిసిన్నవారిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్, హోం మంత్రి శ్రీ సావంత్, దక్షిణ మండలం ప్రధాన సైనికాధికారి మేజర్ జనరల్ చంద్ యాదవ్ ఉన్నారు. వారు అనేకమంది సైనికులతో మాట్లాడి, వారి ఆరోగ్యం గురించి పరామర్శించారు.

కాంటిన్ స్టోర్స్ శాఖ వారు యిచ్చిన బహుమతులను మేజర్ జనరల్ చాన్ సైనికులందరికి పంచిపెట్టారు.

పౌర రక్షణ సంఘం మహిళా విభాగం, సైనికాధికారుల సతీమణుల సంఘం జవాన్లకు తేనీటివిందు చేశాయి

వ్యవసాయోత్పత్తులపై పరిశీలన

నేడు ప్లానింగ్ కమిషన్ బృందం సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ) వ్యవసాయానికి సంబంధించిన ప్లానింగ్ కమిషన్ ఉన్నత శ్రేణి బృందం రేపు సమావేశం జరిపి వ్యవసాయోత్పత్తుల అభివృద్ధి పరిశీలించి తృతీయ ప్రణాళికలో ప్రత్యేకించి వచ్చే యేడాదిలో ఉత్పత్తిని అధికతరం చేయడానికి గైకొనే దగు చర్యలను పరిశీలిస్తుంది ఈ సమావేశం రెండు రోజులు జరుగుతుంది.

విద్యావిషయక కేంద్ర సలహా సంఘం సమావేశం నేడాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి టి.ఐ.)

ఈ నెలలో జరగవలసిన విద్యావిషయక కేంద్ర సలహా సంఘం సమావేశం పార్లమెంటు బడ్జెటు సమావేశం ముగిసే వరకు వాయిదా పడింది

సమావేశం మే నెలలో జరగగలదని భావిస్తున్నారు ప్రస్తుత పరిస్థితులలో విద్యారంగం పాత్రగురించి ప్రధానంగా చర్చ జరుగుతుంది.

కూనూర్‌లో పోలియో వాక్సిన్ ఉత్పత్తికి నిపుణుని సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి టి. ఐ.)

నోటిద్వారా సేవించే పోలియో వాక్సిన్‌ను కూనూరులోని పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉత్పత్తి చేయాలని ప్రసంగ ఆరోగ్యపథ్య సలహాదారు డాక్టర్ ఆల్విన్ సాబిన్ భారత ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.

ఉరిశిక్షలు అమలు

హైదరాబాద్, జనవరి 30

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా చింతపల్లిలంక జాన్ వ్యుడు వెంకన్న కుమారుడైన వోలేటి కామరాజుకు, అతను కె. వీరమ్మ అనే బాలికను హత్యచేసిన నేరానికి రాజమండ్రి సెషన్స్ జడ్జి మరణ శిక్ష విధించారు. ఈశిక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు భాయపరచిన మీదట నిందుతుడిని రాజమండ్రి సెంట్రల్ జైలులో 1963 జనవరి 17వ తేదీ ఉదయం ఉరితీశారు. సైనిక హత్య 1962 జనవరి 4వ తేదీన జరిగింది.

గుంటూరు జిల్లా, బాపట్ల కాపురస్థుడు వెంకటేశ్వర్లు కుమారుడైన చల్లా కొండయ్యకు, అతడు బాపట్లకు చెందిన నక్కల నరాలమ్మ అనే ఆమెను హత్య చేసిన నేరానికి గుంటూరు సెషన్స్ జడ్జి మరణ శిక్ష విధించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ శిక్షను భాయ పరచిన మీదట రాజమండ్రి సెంట్రల్ జైలులో 1963 జనవరి 17వ తేదీ ఉదయం ఉరితీశారు. 1962 జనవరి 21వ తేదీన సైనిక హత్య జరిగింది.

విమాన దాడుల నుండి రక్షణకు పశ్చిమ రాజ్యాల పథకం

ఆందోళన వ్యక్తపరుస్తూ ప్రధానికి పార్లమెంట్ సభ్యుల మెమొరాండం

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

అమెరికా, కామన్వెల్తుకు చెందిన మూడు సభ్యరాజ్యాలు కలిసి ఇండియాలో విమానదాడుల నుండి రక్షణనేర్పాటు చేయడాన్ని గురించి పత్రికలు ప్రచురించిన వార్తలు సొంతం నిజంకావని ప్రధాని తమను కలుసుకోవడానికి వచ్చిన కొందరు కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులతో అన్నారు.

విమానదాడులనుండి రక్షణనేర్పాటు చేసే పథకానికి చెందిన కొన్ని అంశాలను పట్ల పార్లమెంటులో కొందరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమఆందోళన తెలియజేయడానికి ప్రధానిని కలుసుకున్నారు

మూడుదేశాలు సంయుక్తమైన మానిక బృందం ఈ మధ్యే ఇక్కడికి వచ్చారని వారితో వివరంగా చర్చలు జరుపవలసి ఉన్నదని వారిరాకపై ఇప్పుడే అభిప్రాయం లేర్పరచుకోవడం తగదని శ్రీ నెహ్రూ వారితో అన్నారు పార్లమెంటులోని 15 మంది సభ్యులు తమ అభిప్రాయాలను పొందు పరచిన విజ్ఞప్తి పత్రాన్ని వీరు ప్రధానికి అందజేశారు.

మిత్రరాజ్యాలు సైనిక దురాక్రమణను ఎదుర్కొనడానికి చేసిన ఆయుధ సహాయానికి ఈ సభ్యులు తమ కృతజ్ఞత తెలియజేస్తూ ఈ సహాయం ఇండియా మూల విధానాలకు భంగకరం కాని విధంగా ఉండగలదని హామీ ఇవ్వాలని తమ విజ్ఞప్తిపత్రం ద్వారా కోరారు.

విమానదాడుల నుండి రక్షణ కల్పించడానికి పశ్చిమ రాజ్యాల పథకం వివరాలు పత్రికల్లో ప్రకటింపబడినాయని. అవి నిజమైనట్లయితే ఇండియాలో కాక ఇతర దేశాలలో ఇండియా పై విమానదాడులను ప్రతిఘటించే ఏర్పాట్లు ఎన్నో గందరగోళాలకుదారి తీయగలవని, రక్షణ విమానాలను విదేశీయులే నడపగలరని, నిర్వాహకులుకూడా భారతీయుల చేతులలో ఉండవని ఇది దేశానికి ప్రమాదకరంగా పరిణమించగలదనివారు తమ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

1966 సంవత్సరం వరకు మిగ్ విమానాలు 1964 సంవత్సరం వరకు హెచ్.యఫ్-24 జెట్ పైటర్ల ఉత్పత్తి భాగం అవకాశాలపట్ల పార్లమెంటులోని 15 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ సంతృప్తిని కలియజేశారు.

విజ్ఞప్తి పత్రంపైన సంతకాలు చేసిన వారు శ్రీయుతులు అమర్ నాథ్ విద్యాలంకార్, అర్జున్ అరోరా, జి.వి విజయవర్మీయ. డాక్టర్ గోపాలసింగ్. కృష్ణదేవ్ త్రిపాఠీ. శీలాధార్ అష్టాన, డి.వి. శర్మ, ఎ.యం. కారిఖ్, యస్. సి దేవ్, జవహర్ లాల్ రోహాట్గి శీలభద్ర యాజి, పావల్ ప్రభాకర్, కాలకృష్ణ కాష్నీర్, శ్యాం లాల్ షరాఫ్, కుమారి శాంతా పరిక్ట్.

కస్టమ్స్, వాణిజ్య సుంకాల సవరణ బిల్లు రెఫరెన్స్ కేసు

సుప్రీంకోర్టు నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 1 (పి టి.ఐ.)

రాష్ట్రాలకు చెందిన వస్తువులపై కేంద్ర ప్రభుత్వం కస్టమ్స్, ఎక్సైజ్ సుంకాలను విధించేందుకు వీలుకల్పించే నిమిత్తం నముదా వాణిజ్యం, సెంట్రల్ ఎక్సైజ్ సుంకాలు ఉన్నవన్ను చట్టాల సవరణకు తెచ్చిన ముసాయిదా బిల్లు చెల్లుతుందా అనే విషయంపై రాష్ట్రపతి చేసిన "రెఫరెన్సు" పై సుప్రీంకోర్టు తన తీర్పును వాయిదావేసింది.

ఇండొనీషియాకు అనక్తి లేదని బ్రూనీ ప్రజలకు ఇండొనీషియా సామగ్రి పరీ సరఫరాకలియటంలేదని ఏర్పాటైన మైనా కోరటంలేదని సుబాంద్రియో సమాధానమిచ్చారు

మలయానియా ఏర్పాటు

బ్రూనీ మలయానియాలో అంతర్యుద్ధం జాలీపడంగురించి అభిప్రాయాన్ని కోరగా ఆప్రాంత ప్రజల అభ్యర్థనప్రకారం క్రమంగా వారికి పాలనాధికారాన్ని సంక్రమింపజేయాలని ఇండొనీషియా వాంఛిస్తున్నదని మలయానియా ఏర్పాటుకు ప్రజలు వ్యతిరేకంగాఉన్నారని, బలవంతాన ప్రజలపైన ఏనిర్ణయాన్నైనా రుద్దితే మాకుకూడా ఇబ్బందులు ఏర్పడగలవని సుబాంద్రియో అన్నారు.

బ్రిటిష్ సేనల దేరవేతవల్ల పరిస్థితి ఇంకా తీవ్రస్వరూపం దాల్చగలదని కూడా ఆయన అన్నారు.

14 క్యారట్లు వన్నె బంగారం ఆభరణాల తయారీసమస్యలు

తోడ్పాటుకు సూచనలు చేయాలని కంట్రోలు బోర్డు విజ్ఞప్తి

బొంబాయి ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

పద్నాలుగు క్యారెట్లకు మించిన మేలిమి బంగారంతో ఆభరణాలు తయారుచేయరాదని నిషేధించిన పలితంగా ఏర్పడే చిక్కులను అధిగమించే నిమిత్తం తమకు ఏవిధంగా తోడ్పడవచ్చునో సూచించవలసిందిగా స్వర్ణకారుల సంఘాలను, బంగారం కంట్రోలు బోర్డు చైర్మన్ శ్రీ జి. వి. కొటాక్ నేడు కోరారు.

రికార్డుచేసినశ్రీకొటాక్ ఉపన్యాసాన్ని అఖిలభారత బొంబాయి కేంద్రం నేడు ప్రసారంచేసింది. ఎన్నిఆభరణాలైనా తయారు చేయడానికి ఏవిధమైన ఆంక్ష లేదని, 14 కారెట్లకు మించిన మేలిమి బంగారంతో మాత్రం నగలమతయారు చేయకూడని ఆయన వివరించారు.

ఈ చర్యల ఫలితంగా ఏర్పడే స్వర్ణకారుల నిరుద్యోగ సమస్యను శీఘ్రగా పరిశీలించగలమని. ఆయన చెప్పారు.

శ్రీకొటాక్ ఉపన్యాసంలో యింకా యిలా అన్నారు.

14 క్యారెట్ల మేలిమి బంగారంతో ఆభరణాలను తయారు చేయడం మొదట రోజులలో కొన్ని చిక్కులు తలెత్తవచ్చు. అవసరమైన పట్ల కొంత శిక్షణకు పదుపాయాలు కలిగించవచ్చు కూడా 14 క్యారెట్ల మేలిమి బంగారంతో కొన్ని రకాలైనవాటాకు ఆభరణాలను తయారు చేయడం సాధ్యం కాదనేవిషయమై నిపుణుల స్థాయిలో పరిశీలన జరుగుతున్నది.

ప్రస్తావ్యమైన వృత్తులలో ప్రవేశించదలచిన స్వర్ణకారులకు ఆర్థిక, తదితరసహాయం అందచేసేవిషయంకూడా పరిశీలించగలమని. అందువల్ల స్వర్ణకారుల సంఘాలు స్పష్టమైన సూచనలు చేయాలని ఆయనకోరారు.

మహిళలకు విజ్ఞప్తి

మనం యిప్పుడు నూతన సామాజిక వ్యవస్థ. సాంఘిక విప్లవంలో అడుగిడుతున్నాం. మహిళలకు బంగారంపట్ల కలమోజు తొలగించేబాధ్యతను సాంఘికసంస్థలు-ముఖ్యంగా మహిళా సంఘాలు నిర్వహించాలని శ్రీకొటాక్ విజ్ఞప్తిచేశారు.

బంగారంధర తగ్గుదల పరుగుల ధరల పరలని నిలకడగా ఉంచడానికి దోడ్పడగలరని అన్నారు ఆయన.

కంట్రోలుబోర్డు సమావేశం

కలకత్తా, ఫిబ్రవరి 1

బంగారం కంట్రోలుబోర్డు రెండవ సమావేశం నేడిక్కడజరిగింది. బంగారం కంట్రోలునిబంధనలను అమలు పరచే విషయమై బోర్డు, బంగారం వర్తకులతోను, స్వర్ణకారుల సంఘాలతోను చర్చలుజరిపింది.

ప్రభుత్వంతో సహకరించడానికి ప్రతినిధులు అంగీకరించారని బోర్డు చైర్మన్ శ్రీకొటాక్ విలేకరులతో చెప్పారు.

కొన్ని చిక్కులను గురించి వర్తకులు స్వర్ణకారులు పేర్కొన్నారని, కాని బంగారం కంట్రోలు నిబంధనలను అమలుపరచనిదే బంగారం దొంగరవాణా అరికట్టబడదనిఆయనచెప్పారు. బంగారం దొంగరవాణాను పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వ చర్యలు ఫలించలేదని, యిందువల్ల దేశానికి సాలీనా 50 కోట్ల నష్టం వాటిల్లుతున్నదని శ్రీ కొటాక్ తెలియజేశారు

బంగారం ధర తగ్గిన పక్షంలో దొంగరవాణాపట్ల కూడా ఆసక్తి తగుతుందని శ్రీ కొటాక్ చెప్పారు బంగారాన్ని తక్కువగావినియోగించడంవల్ల కూడా ధర తగ్గుతుందని అన్నారు.

ఆభరణాలలో 90 శాతం నగలను 14 క్యారెట్ల మేలిమి బంగారంతో తయారు చేయవచ్చునని శ్రీ కొటాక్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

స్వర్ణకారులు సహకార సంఘాలు ఏర్పరచుకొని 14 క్యారెట్ల మేలిమి బంగారంతో నగలను తయారు చేయడానికై తమ పనిముట్లను మార్చుకొని, కొత్తరకం యంత్రాలను కొనేయెడల ప్రభుత్వంవారికి తప్పకుండా సహాయపడగలదని కంట్రోలు బోర్డు చైర్మన్ ప్రకటించారు.

రావల్పిండిఒప్పందాన్ని కాలరాచి పాక్ పత్రికల దుష్ప్రచారం

కాశ్మీర్‌పై మంత్రుల స్థాయీ చర్చలు తుదకు విఫలమేకాగలవని ఊహాగానాలు

కరాచీ. ఫిబ్రవరి 1 (పి.టి ఐ.)

ఇండియా పాకిస్తాన్ల మధ్య కాశ్మీర్, తదనుబంధ సమస్యలపై ప్రారంభమైన మంత్రుల స్థాయి చర్చలకోసం జరుగనున్న మూడవ సమావేశానికి పట్టుమని వారం రోజులైనా వ్యవధి లేదు. పాకిస్తాన్ పత్రికలు గత డిసెంబరులో రావల్పిండిలో జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ ఇంకా ఉభయదేశాల మధ్య విద్వేష ప్రచారాన్ని సాగిస్తూనేఉన్నాయి.

ఉభయదేశాల మంత్రుల మధ్య మూడవసారిగా చర్చలు ఈ నెల 7 లేక 8 నాడు కరాచీలో జరుగనున్నవి.

(1) ఇండియా ఐక్యరాజ్య సమితి అజమాయిషీలో కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరుపడానికి నిరాకరిస్తూ మంకుపట్టుపడుతున్నదనీ: (2) పశ్చిమ రాజ్యాల నుండి ఆయుధ సహాయం పొందడానికి చర్యలు దీర్ఘకాలం కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నదీ; (3) పశ్చిమరాజ్యాల మిత్రరాజ్యమైన పాకిస్తాన్‌తో తాను సత్సంబంధాలుకలిగి ఉండగోరుతున్నట్టు నటించాలనే ఇండియా చర్యలను వినిపించుకొంటున్నదనీ పాకిస్తాన్‌లోని ప్రముఖపత్రికలు సంపాదకీయాలు ప్రత్యేక వ్యాసాలు ప్రచురిస్తున్నాయి.

చర్చలు చివరకు విఫలమైతీరుతాయని అనేక పాక్ పత్రికలు జోస్యం కూడా చెప్పినవి.

నాగాలాండ్‌లో సేనల కేంద్రీకరణ వార్తలపై అధికారి ఖండన

న్యూఢిల్లీ జనవరి 31 (పి.టి.ఐ.)

బాగా విద్రోహులతో పోరాడటానికి మమూరు 5 లక్షల మంది భారత సైనికులను నాగాలాండ్‌లో కేంద్రీకరించారని కొన్ని విదేశ పత్రికలలో వచ్చిన వార్తలు అర్థ రహితమైనవని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు.

భారత సైన్యంలో అధిక భాగం సైనా ముప్పును ఎదుర్కొనడానికి ఆ దేశంతో మనకున్న 2500 మైళ్ళ పరిహద్దుపై కేంద్రీకరించబడి ఉన్నాయని ఆయన అన్నారు.

నాగాలాండ్‌కు సంబంధించినంత వరకు భద్రతాదళాలలో చిన్న భాగం మాత్రమే అక్కడ ఉన్నది అదీ కూడా గ్రామీణ వలంటీర్లు, సాయుధ పోలీసులతో కూడుకొన్నదే. నాగాలాండ్ జనాభా అంతా కలిపితే 8,50,000 మాత్రం ఉన్నదని ఆయన అన్నారు.

మంచిర్యాల మార్కెట్ కమిటీ

అధ్యక్షుడుగా శ్రీకె వి.రమణయ్య ఎన్నిక

మంచిర్యాల, ఫిబ్రవరి 1 (ప్ర. వి.)

మంచిర్యాల మార్కెట్ కమిటీ సమావేశం మాజీ అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ జి. వి. పీతాంబర్ రావు అధ్యక్షతన ఇటీవలజరిగింది. సమావేశానికి 11 మంది సభ్యులు హాజరైనారు. మార్కెట్ కమిటీ నూతన అధ్యక్ష పదవికి శ్రీ విడ్డీలాల్ శ్రీ కె. వి. రమణయ్య పేరును సూచించారు. శ్రీ బొల్లం భూమయ్య సమర్థించారు. మరోప్రతిపాదన ఏదీరానందున శ్రీ కె. వి. రమణయ్య మంచిర్యాల మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు సమావేశాధ్యక్షులు ప్రకటించారు. మాజీ అధ్యక్షులు శ్రీ జి. వి. పీతాంబర రావు నూతనాధ్యక్షుని అభినందించారు. శ్రీ శ్రీ కె వి రమణయ్య కమిటీసభ్యులకు కృతజ్ఞత తెలుపుతూ ముందుకూడా కార్యనిర్వహణలో తనకు సహాయ సహకారాలు అందజేయగలరని సభ్యులకు విజ్ఞప్తిచేశారు. ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

షెక్కార్ నగర్‌లో కలరా వ్యాధి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

షెక్కార్ నగర్, ఫిబ్రవరి 1

షెక్కార్ నగర్‌లో యింత వరకూ 21 మందికి కలరా వ్యాధి సోకినట్లు, వారిలో 17మందికి నయమున్నట్లు తెలుస్తున్నది.

మునిసిపల్ అధికారుల, వైద్యశాఖ వారు కలరా నిరోధక చర్యలను సమయానికి గైకొన్న కారణంగా యిప్పుడు పరిస్థితి అదుపులోకి వచ్చింది.

పులిని చంపిన వారికి బహుమతి

హైదరాబాదు, ఫిబ్రవరి 1

నిజామాబాదు డివిజను జాన్సీవాడ రేంజిలోని బిర్కూర్, మైలారం, నర్సిల్లాబాదు పరిసర ప్రాంతాలలో ఒక పులి నరమాంస భక్షక మృగంగా మారి సంచరిస్తున్నట్లూ, గత నాలుగు సంవత్సరాల నుంచి చాలా భీభత్సం కలిగిస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఈ పులిని ప్రజలు ఎవరైనా వధించవచ్చని మొదటి సారిగా 1959 డిశంబరులో ప్రకటించడం జరిగింది. తరువాత యీ ప్రకటనను మళ్ళ మళ్ళీ చేయడం. ఈ పులిని చంపిన వారికి ప్రభుత్వం రు. 50ల రొక్కం బహూకరిస్తుందని ప్రకటించడం కూడా జరిగింది అయినప్పటికీ ఇది వధించ బడలేదు. ఇంకా ఆ ప్రాంతాలలో కనిపిస్తూనే వుంది.

కనుక ఇప్పుడు నిజామాబాదు రేంజి మంచిప్ప బ్లాకు, జాన్సీవాడ రేంజి సంగం, హాజిపూర్ బ్లాకులు, మైలారం గ్రామ ప్రాంతంలో తిరుగుతున్న యీ నరమాంస భక్షక పులిని వధించిన వారికి రు. 50 లు బహూకరించబడతాయని ప్రకటించబడుతున్నది. అయితే యీ బహుమతి మొత్తం ఒక పరతుపై ఇస్తారు. అదేమంటే పులిని వధించినట్టు దాఖలాగా దాని చర్మం, పులెను చూపిన తేదీ నుంచి మూడు నెలల వరకు ఆ ప్రాంతంలో మనుష్యులెవ్వరూ పులి వాతబడకూడదు. పులిని చంపిన వ్యక్తి దానిని చర్మాన్ని ట్రాఫిగా తనవద్దనే అట్టిపెట్టుకోవచ్చు.

ప్రణాళిక సంఘసభ్యులతో సుబాంద్రియోసమావేశం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1 (పి. టి ఐ)

ఇండొనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడు ఒకగంట సేపు ప్రణాళికా సంఘ సభ్యులతో చర్చలు జరిపారు.

భూమిలులేని కార్మికులు, సహకార సంఘాలు, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలపాత్ర, తదితర విషయాల గురించి వారు పరస్పరం అభిప్రాయాలను తెలియపరచుకున్నట్టు భావిస్తున్నారు.

ఈ సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీగుల్జారీలాల్ నందా సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్, శ్రీ తర్లోక్ సింగ్ హాజరైనారు.

అంతకు పూర్వం డాక్టర్ సుబాంద్రియో శ్రీ నందాతో కొంత సేపు సమావేశమైనారు.

డాక్టర్ సుబాంద్రియో పత్రికా గోష్ఠి

(1వ పేజీ తరువాయి)

మమూరుగంట సేపు ఈ చర్చలు కొనసాగాయి.

"సదా ఆశావాది"

చర్చల తర్వాత విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ సుబాంద్రియో ఈ కాలా లేఖ గురించి చెప్పారు. దానిపై వ్యాఖ్యానించడానికి నిరాకరిస్తూనే ఆయన "నేను సదా ఆశావాదిని" అని అన్నారు.

శ్రీ నెహ్రూ వ్యాఖ్య

ప్రధాని నెహ్రూకూడా చర్చల వివరాలగురించిన ప్రశ్నలకు సమాధానాలివ్వలేదు. చర్చలు ప్రతికూల వాతావరణంలోనే సాగాయనిమాత్రం అన్నారు.

శ్రీ నెహ

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ . 4255
100 కి గా 9ముల తూకం
శుక్రవారం 1-2-1963

పన్నబియ్యం కొ॥	50-00	61-00
పన్నబియ్యం పా॥	60-00	75-00
దొడు బియ్యం	48-00	49-00
వరంగల్ . సూపర్ ఫైన్	80-00	81-00
ముతక బి॥		
అక్కుళ్ళు పా॥	47-00	50-00
అక్కుళ్ళు		
19 పౌం బి॥	50-00	54-00
24 పౌం బి॥	64-00	65-00
యం కె. కె.	62-00	63-00
కుసుమ బి.	49-00	58-00
కుసుమ పా॥		
తిల్లి లోగాలు	62-00	63-00
కె. 12 బి॥	60-00	61-00
తెల్ల తొవ్వలు	55-00	58-00
పట్టి " 2 రం॥	80-00	84-50
పచ్చ "	85-00	87-00
పసుపు	166-00	170-00
పెద్ద కందులు	47-00	50-00
ఎర్ర కందులు	42-00	43-50
పెసలు	42-00	49-00
మిరుములు	61-00	66-00
పెసగలు	48-00	50-00
ఉలవలు	26-25	27-00
వెల్లం	55-00	60-00
మిర్చి	150-00	200-00
కొత్తచింతపండు	55-00	60-00
ఉల్లిగడ్డ	18-00	30-00
గోధుమలు చి॥	65-00	75-00
మక్క గోధుమలు		
శనుములు	64-00	69-00
నువ్వులు	95-00	110-00
యిలాతి పలుకు	65-00	68-00
పెద్ద యిలాతి	93-00	98-00
ఆముదాలు	59-00	61-00
పత్తి గింజలు	34-50	35-50
సూదె	13-00	
పెద్ద కందిపప్పు	67-00	68-00
చిన్న కందిపప్పు	60-00	62-00
మిరుప పప్పు	88-00	90-00
పెసర పప్పు	65-00	67-00
పెసగ పప్పు	51-00	61-00
పిరిపెసగ పప్పు	70-00	72-00
లంకపప్పు	47-00	50-00
దనియాలు	43-00	62-00
ఇలాతి		

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 1

(బంగారు ధర తెలియవలసలేదు.)

బులియన్ వెండి రెడి	223-00
సూదె గింజలు రెడి	
వేరుపెసగ పెద్దది	40-50
నిజాం	41-25
కోరమాండల్ రెడి	42-25
సూదె గింజలు [వాయిదా]	
అవిశె పెద్దవి)	33-00
" చిన్నవి	31-75
ఆముదాలు (మద్రాసు)	32-00
" పెద్దవి	31-62
వేరుపెసగ సూదె	16-80
కొబ్బరి సూదె	31-25
అవిశె "	14-80
ఆముదం (మొదటి రకం)	14-60
" (రెండవ రకం)	13-85
పుదీన	112-00
పాదరసం	2425-00
కర్పూరం	16-00
లవంగాలు	315-00
మిరియాలు	185-00
రాగిముక్క	542-00
సీసం	165-00
తగరం	244-00

స్టేట్ బ్యాంకులో జమకట్టిన విగాళా

హైదరాబాద్, ఫిబ్రవరి 1

జనవరి 25వ తేదితో అంతమయిన వారంలో హైద్రాబాదులోని స్టేట్ బ్యాంకుకు బంగారం ఆభరణాల రూపంలో దిగువ విరాళాలు అందాయి.

శ్రీ పి. జగదీష్ హారాయణ్, హైద్రాబాదు. ఒక ఉంగరం శ్రీమతి యిగె శాంతమ్మ కేరాఫ్ శాలిగె ద్రోరి పంచాయతీ కమిటీ ఒక గాజు శ్రీమతి కమీరు సీపాలేగం, హైద్రాబాదు ఒక జత చెవిపోగులు, హైద్రాబాదు మేయర్ రాజి కుముదిని దేవి ద్వారా 3 ఉంగరాలు, ఒక గొలుసు ఒక గుండ, ఒక గొలుసు ఒక ఉంగరం

జనవరి 30వ తేదిన గ్రీన్ లాండ్స్‌లో ముఖ్యమంత్రికి దిగువ విరాళాలు అందాయి.

శ్రీపి. రాంరెడ్డి, న్యూఢిల్లీ రు. 1000 హైదరాబాదులోని 28వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన, ప్రదర్శనకమిటీ రు. 1000

పెకింగ్‌తో చర్చలకు బ్రిటిష్ కమ్యూనిస్టు ప్రముఖుని పయనం

లండన్, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ.)

చైనీస్ వాయకులతో చర్చలు జరిపే నిమిత్తం బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి జాన్ గ్రాంట్ మొన్నటిరోజున పెకింగ్‌కు బయలుదేరి వెళ్ళారు.

మాస్కో, పెకింగ్ వాయకుల మధ్య తీవ్రమైన తీవ్ర విభేదాలు, ఇండియా చైనా సరిహద్దు సంఘర్షణపై ఆయన చైనీస్ వాయకులతో చర్చించనున్నట్టు కమ్యూనిస్టుపార్టీ వర్గాలవారు పేర్కొంటున్నారు.

ఇండియా-చైనా సరిహద్దులసంఘర్షణపై బాహాటంగా పెకింగ్ విమర్శిస్తూ వచ్చిన విమర్శిస్తూ వచ్చిన విమర్శిస్తూ అకస్మాత్తుగా అంశా మార్చుకొని రష్యా వాదాన్ని సమర్థించ బూనుకోవటం కూడా బ్రిటిష్ కమ్యూనిస్టువర్గాలకు సంకట ప్రాయంగానే పరిణమించింది.

గత నెలలో భారతకమ్యూనిస్టుపార్టీ వాయకుడు శ్రీ యస్. ఎ. డాంగే వచ్చి వచ్చి చెప్పాలని యత్నించినప్పుడు సరిహద్దు వివాదంలో ఇండియావాదమే సమంజసమని అంగీకరించడానికి నిరాకరించినప్పటికీ. ఇటీవల బ్రిటిష్ కమ్యూనిస్టు వాయకుడు మాస్కోవెళ్ళి వచ్చి నప్పటి నుంచి చైనా ఖరీలో కొంత మార్పు గోచరిస్తునే ఉన్నది.

కాశ్మీర్ సమస్య

1 వ పేజీ తరువాయి

బ్రిటన్ పన్నిహితంగా పరిశీలిస్తున్నదనీ. ఉభయ పక్షాలు వాంఛిస్తేతప్ప మధ్యకోక్యం కలుగజేసుకోదని శాసన్వెల్తు సంబంధ వ్యవహారాల శాఖమంత్రి ప్రతినిధి పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ శేషన్ విలేఖరితో అన్నారు.

ఉభయదేశాలమధ్య కొనసాగుతున్న చర్చలు విఫలమయ్యేపక్షంలో కాశ్మీర్ విభజన ప్రతిపాదన అమెరికా సూచించగలదని న్యూయార్క్ టైమ్స్ కథనం పైన వ్యాఖ్యానించ వలసిందిగా కోరగా బ్రిటన్ ప్రతినిధి పైవిధంగా అన్నారు.

కాశ్మీర్ విభజన ప్రతిపాదన గురించి అమెరికా బ్రిటన్ సమైక్యంగా సమాలోచన సాగిస్తున్నదా అని ప్రశ్నించగా ఏమీ చెప్పదలచుకోలేదు. పరిస్థితిని పరిశీలిస్తున్నాం" అన్నారాయన.

ఉత్తర బోర్నియోపై ఫిలిప్పీన్స్ హక్కు త్రోసివేత

లండన్ ఫిబ్రవరి 1 (ఎ.పి)

ఉత్తర బోర్నియో తమకు చెందాలన్న ఫిలిప్పీన్స్ వాదాన్ని తిరస్కరించ ఆంలో బ్రిటన్, ఫిలిప్పీన్స్ మధ్య డగ్లస్ యాపియా భద్రతగురించి జరిగిన చర్చలు నేడు ముగిసినవి.

శిశు వైద్యసభ

(1వ పేజీ తరువాయి)

యాలు మనకు పెట్టని ప్రాకారాలని కల్పించుకొన్న అపోహలన్నీ నేడు తొలగిపోయాయని ఆమె వివరించారు, ఈ విషయకర పరిస్థితిలో మనయావచ్ఛక్తిని దేశ రక్షణకు వినియోగించవలసి ఉన్నదనీ. అదే సమయంలో మనం ఇంతకాలం శాంతి యుతంగా సాగిస్తూవచ్చిన జాతీయాభివృద్ధి కార్యక్రమాలను కూడా కొన సాగించుకోవలసి ఉన్నదనీ డాక్టర్ సుశీలా నయ్యర్ అన్నారు.

ప్రస్తుత అత్యాంతర పరిస్థితిని దృష్టి కొనే నిమిత్తం ఆరోగ్యపథకాలను కొనసాగించడమే కాక కొన్ని రంగాలలో విస్తృతంచేయాలని కూడా ప్రభుత్వం సంకల్పించిందని ఆమె పేర్కొన్నారు. జాతి ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మన దేశరక్షణ పాటవాన్ని దృఢమైన ప్రాతిపదికపై నెలకొల్పుకోవాలని ఆమె అన్నారు.

సరిహద్దు యుద్ధంవల్ల మన ఆరోగ్య పథకాలను తిరిగి తీర్చిదిద్దుకోవలసిన అగత్యం ఏర్పడింది అత్యాంతరపరిస్థితిలో ఏర్పడిన ప్రత్యేకావసరాల దృష్ట్యా వైద్య శిక్షణ సౌకర్యాలను విస్తృత మొనరించవలసి వచ్చింది.

నేటి విషమకర పరిస్థితిలో అవసరమైనంత సంఖ్యలో వైద్యులకు తగు శిక్షణ ఇవ్వడం మన ప్రథమ కర్తవ్యం అని ఆమెఅన్నారు. వైద్యకళాశాలలలో మరి మూడువేలమంది ప్రవేశానికి అవకాశం, శిక్షణా శాలాన్ని పాలుగున్నర సంవత్సరాలకు పరిమితం చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్టు ఆమె వివరించారు.

కేంద్ర ఆరోగ్య శాఖ వైద్య విద్య విభాగం డైరెక్టర్ జనరల్ మేజర్ కె. యస్. రావు అతిథులకు స్వాగతం చెబుతూ మన దేశంలోని జనాభా 44 కోట్లుకాగా వైద్యుల సంఖ్య 70 వేలు మాత్రమేననీ అంటే 6000 మంది ప్రజలకు ఒక డాక్టర్ వంతున ఉన్నారనీ. 1971 నాటికి 2000 మందికి ప్రజలకు ఒక డాక్టర్ వంతున ఉండేలా చేయాలన్న లక్ష్యమని ఆయన అన్నారు.

ఆకాశవాణి

ఆదివారం
3-2-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రస్తుతాంశం 7-20 వంగీతశిక్షణ 7-45 శ్యామలాదేవి ఖయాల్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాదు విపణి 8-25 పిల్లలకు పాటలు 9-00 బచ్చోంకేలియే 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి (స్త్రీల కార్యక్రమము 1-30 దేశభక్తి గీతాలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవిహారం పిల్లల కార్యక్రమము 3-00 విజయవాడ వరకు 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 క్రీడా సమీక్ష (ఉర్దూ) 7-30 ఉర్దూలో వార్తలు 7-45 హైదరాబాద్ విపణి 8-00 చిత్ర సీమ 8-30 భారతదేశ స్వరూపం 8-40 శ్యామలాదేవి ఖయాల్ 8-55 పత్రికా సంగ్రహం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-30 వర్తమానాంశం ఢిల్లీ నుండి రిలే 9-45 సుగమ్ సంగీత్ 10-00 శ్యామలాదేవి ఖయాల్ 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసైకిళ్ళు)

ఉ॥ 3-30 హైదరాబాద్ ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్ళు)

3-00 హైదరాబాదు ఎ వరె 8-15 బి ఆర్. ధనం వి. బి. కనకదుర్గ వయొలిన్ సి. సుబ్బారావు: మృదంగం 9-30 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసైకిళ్ళు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె 2-10 శాస్త్రీయ సంగీతం 2-30 హైదరాబాద్ ఎ వరె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసైకిళ్ళు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరె 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వాద్యబృందం: నిలయ విద్వాంసులు 8-00 హైదరాబాద్ ఎ వరె 10-00 వంగితామృతం 10-30 హైదరాబాద్ ఎ వరె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 శ్యామగరాజ కృతి సమామ్నాయం టి. కె. రంగాచారి 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 విస్తృతల బృందం: శహనాయ్ 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి రిలే) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి 8-00 కాదంబరి కదంబ కార్యక్రమము 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 సాయిత్ర ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సుందరవల్లి సూర్యనారాయణమూర్తి క్లారినెట్ 8-30 భారతదేశ స్వరూపం ఢిల్లీ నుండి రిలే 8-40 దేశభక్తి గేయాలు 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-30 వర్తమానాంశం ఢిల్లీ నుండి రిలే 9-45 లలిత సంగీతం: 10-00 మంగళంపల్లి బాలమురళి శకుంతలారామన్ 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

రక్షణ నిధికి చెరకురైతుల విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

మెర్కూర్ నగర్ ఫిబ్రవరి 1

జాతీయ రక్షణ నిధికి బన్నవాడ డిపోకు చెందిన, బాదువల్లి మిర్జావల్లి చెరకు రైతులు. టన్ను చెరకుకు రు 5. లవంతున 20 వేల రూపాయలను విరాళంగా యిచ్చారు.

చెరకు బిల్లులను రైతులకు చెల్లించే సమయంలో, ఈ డబ్బును ఫ్యాక్టరీ యజమానులు మినహా యించి రక్షణ నిధికి జమచేస్తారు.

మద్యనిషేధం:నినాదాలు

(2 వ పేజీ తరువాయి)

లంలో ఎంత పుష్కలత్తి చేస్తే అంత అనుభవించ డానికి వీలుంటుంది కాని యుద్ధ పరిస్థితులలో అధికోత్పత్తి చేయాలి. తక్కువ ఖర్చు చెయ్యాలి. ఆ పొదుపు చేసిన ద్రవ్యాన్ని ప్రభుత్వం చేసే యుద్ధ ప్రయత్నాలలో వినియోగించాలి. ఈ మిగులు ద్రవ్యం ప్రజల దగ్గరనే వుండే వినిమయ వస్తువుల మీద దాని ప్రభావం తప్పదు. ఆ ఫలితంగా ధరలు ఎక్కువయి సామాన్యుని స్థితి దుర్భరమై పోతుంది. అధికోత్పత్తితో సమానంగా దేశపు వస్తువుల మారక ద్రవ్యపు యంత్రాంగం చురుకుగా పని చెయ్యాలి. అధికోత్పత్తికి వలసిన పెట్టుబడిని అవసరమైతే తరుగు బడ్జెటు విధానం ద్వారా సరఫరా చెయ్యాలి. ప్రజలలో కొనుగోలు శక్తి ఎక్కువయినపుడల్లా అధిక వస్తువుల ద్వారా లేదా సేవల్ సేలింగ్స్ ద్వారా ఆకొనుగోలు శక్తిని తగ్గించేయాలి. ఈ సేవల్ సేవింగ్స్ స్వచ్ఛందమైనవది. కావున దాని వల్ల అంతగా ప్రయోజనం వుండదని అనుభవైక వేద్యంకదా. ఇక మిగిలింది అధిక వస్తువులు. దానివల్ల ప్రజలలో వ్యతిరేకా భావం అసంతృప్తిచెలరేగక తప్పదు. ఇవన్నీ ప్రభుత్వ యంత్రాంగాలన్నీ అనుకున్న విధంగా నడిచినట్టయితేనే సాధ్యం ఎక్కడలోపంవున్నా ధరలు ఆకాశాన్ని అంటుకాయి ఇంతచేసినా యిందవల్ల వచ్చే కాబడి ఖర్చితంగా యింత వుంటుందని చెప్పలేం. ఈ యుద్ధ ప్రయత్నాలకి మనూరు 800 లేక 400 కోట్ల రూపాయలు కావలసి వుంటుందని తెలుస్తూంది ఇంతవరకు దేశం మొత్తంమీద యుద్ధ నిధికిగాను వసూలయిన మొత్తం 30 కోట్ల రూపాయలకు మించదు కావలసిన మొత్తంలోయిదివముద్రంలో కాకిరెట్ట మాత్రమే.

పోతే, మద్యనిషేధ వ్యతిరేకుల ప్రచారం, ఆ చట్టం జయప్రదం కాకపోగా పాలిన800కోట్లురూపాయలుఎక్కడనుండి ఆదాయం ప్రభుత్వం సమకూడుతుందని ప్లానింగ్ కమిషన్ అంచనా ప్రచారం 50 కోట్లు మాత్రమే ప్రభుత్వం వస్తపోతూంది. పోనీ ప్లానింగ్ కమిషన్ చెప్పిందే నమ్ముదాం. 50 కోట్ల రూపాయలు ఏమంత చిన్న మొత్తమా నిర్లక్ష్యం చేయడానికి ఆదొక "తెల్ల ఏనుగు"(White Elephant) గా పరిణమించింది. రాష్ట్ర ప్రభుత్వాలకిపొదుపు పుస్తకాలద్వారా నయాపైసలు జమా చేస్తున్నాం. "ఎంతచిట్టు అమ్మితే చిట్టి పెళ్ళి అవుతుంది." లాపుంది మన పొదుపు వుద్యమం ఈ యుద్ధ పరిస్థితి వల్ల కొన్ని పాంథిక కార్యాలయాలు ఎత్తెయ్యాలనీ విద్యా సౌకర్యాలు తీసెయ్యాలనీ. మాటలు చేస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని వేల వుపాధ్యాయులు నిరుద్యోగులయ్యారు ప్రజారోగ్య సంస్థలన్నా ప్రజలవిద్యా సౌకర్యాలన్నా యీ మద్యనిషేధం ముఖ్యమా? పరిణామ విద్యద్వారా యీ మద్యపానాన్ని అరికట్ట వచ్చును కదా

ఈ మద్య మరొక వాదం వినవస్తూంది మద్యనిషేధం వల్ల కొన్ని రాష్ట్రాలు రావలసిన ఆదాయాన్ని కోల్పోతున్నాయి అందువల్ల ఆ రాష్ట్రంలోని పాఠశాలలు ప్రాజెక్టులకుకావలసిన ధనసహాయాన్ని కేంద్రప్రభుత్వం యిస్తూంది మద్యనిషేధం లేని రాష్ట్రాలు మద్యపానం మీద వసూలు చేసిన వన్నులలో కొంతభాగాన్ని కేంద్రప్రభుత్వానికి ఒప్పచెప్పుతున్నాయికదా ఇతర రాష్ట్రాల కోసరం మారాష్ట్రాలలోవన్నులభారం ఎందుకు పెంచుకోవాలి? మద్యనిషేధం అమలు జరిపి ఆ వన్నులభారం లేకుండా చేసుకుని జాముకూడా కేంద్ర సహాయాన్ని అరించవచ్చును కదా అన్ని రాష్ట్రాలూ మద్యనిషేధం అమలు జరిపితే కేంద్రం వాటికి అంత మేరకు సహాయ్యం చెప్పగలదా ప్రస్తుతపు అత్యవ్యయిక పరిస్థితిలో

ఆంధ్ర పశ్చిమ బెంగాల్ అస్సాం రాష్ట్రాలు వాటి కొరకు మూడు గనుల పరిశ్రమలమీద వచ్చే రాయల్టీలను హెచ్చించడానికి ప్రయత్నించినవి. "ఏ రెండు రాష్ట్రాలుగాని దేశంలో యితర రాష్ట్రాలను యిబ్బందిపెట్టి తమ రాష్ట్రాల రాబడి పెంచుకోకూడదని" కేంద్రప్రభుత్వం చెప్పింది సమంజసమైనదికూడాను మరి మద్యనిషేధంలో కొన్ని రాష్ట్రాలకోసరంయితర రాష్ట్రాలను శిక్షించడం మనదం సబబుగా వుందా?

నూఢిల్లీకి అమెరికన్ రక్షణోత్పత్తుల, నిపుణుల బృందం ఆగమనం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1 (పి టి ఐ)

భారత దేశరక్షణ ఉత్పత్తి విస్తరణ కార్యక్రమాన్ని పరిశీలించే నిమిత్తం, అమెరికా రక్షణ ఉత్పత్తి శాఖకుచెందిన 12 మంది నిపుణులగల ఒకబృందం నేడు న్యూఢిల్లీకి చేరుకున్నది

ఈ జట్టువాయకుడు కరోల్ హెచ్ స్టాలే (అమెరికాప్రభుత్వ రక్షణశాఖలో ఉత్పత్తి విభాగపు ఇంజనీరు) భారత దేశంలో రెండు వారాలపాటుఉంటారు

నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లాలో జనవరి 26వ తేదీ వరకు జాతీయ రక్షణనిధికి మొత్తం రు 10 04 10/లు 3,878 గ్రామాల బంగారం పేకరించబడినట్టు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి జాతీయ రక్షణనిధి విరాళాలు

హైద్రబాదు ఫిబ్రవరి 1

దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి రక్షణనిధి పేరిట, జాతీయ రక్షణనిధికి విరాళాలను యిచ్చిన మరికొందరు దాతల పేర్లను ఈదిగువన ప్రకటిస్తున్నాము.

లోగడ వసూలైన మొత్తం	2,06,986-37
1. మెస్సర్స్ భారత్ ఫ్లోర్ మిల్స్. హిప్పాంగంజ్, సికిందరాబాదు,	209-44
2. రియంగ్ మెన్స్ అసోసియేషన్, నల్లకుంట యూనిటీ రోడ్డు హైద్రాబాదు,	25-00
3 మెస్సర్స్ గోకులే భవన్, హిప్సాన్‌గంజ్, సికింద్రాబాదు.	22-00
4 ది సోషల్ సర్వీస్ అసోసియేషన్ గవర్నమెంట్ నిజామియా టిబ్బీ కాలేజి చార్ మినార్, హైద్రాబాదు,	17-50
5. శ్రీ కె. రామమోహన్ రావు సికింద్రాబాదు,	5-00
6 శ్రీగోపాల్ రావు పట్వారి రామవరం పోస్టు, మెదక్ జిల్లా,	5-00
వెరసిమొత్తం	2,07,270-31

టిబెటన్ల ప్రవేశాన్ని అరికట్టడానికి సిక్కిం కట్టు దిట్టాలు

గాంగ్‌టక్ ఫిబ్రవరి 1 (పి టి ఐ)

సిక్కింలోకి టిబెటన్ల అక్రమప్రవేశ నిరోధక చర్యలను సిక్కిం ప్రభుత్వ తీవ్రతరం చేసిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

గతసంవత్సరంజూన్ నెలలో ఇండియా టిబెట్ లమధ్య వాణిజ్యం ఆగిపోయిన సందర్భంలోనే, సిక్కింలోకి టిబెటన్ల ప్రవేశంపై సంపూర్ణ ఆంక్ష విధించడం జరిగిందని ఆ ప్రతినిధి పత్రికా విలేఖరులతో చెప్పారు. ప్రస్తుతం సరిహద్దు దాటివచ్చే వారిని నిశితంగా పరీక్షించడం జరుగుతున్నదనీ టిబెటన్ల ప్రవేశంపై పోలీసులు అతి జాగరూకతవహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

హోంగాన్గులదేశం పర్యాటకులు ప్రభుత్వం త్వరలో ఆర్డినెన్సు జారీ చేయనుందని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

న్యాసాలాండ్ ప్రధానిగా బండా పదవీస్వీకారం

జోంబా [న్యాసాలాండ్] ఫిబ్రవరి 1 (రాయిటర్)

న్యాసాలాండ్ తొలి ప్రధానిగా డాక్టర్ హేస్టింగ్స్ బండా నేడు ప్రమాణస్వీకారం చేశారు.

కెనరా బ్యాంకు
స్పెషల్ బ్రాంచ్ - ప్రచార పవిలియన్

భారతీయ కరెన్సీలో అత్యున్నత విలువైన రు. 10,000 రు. 5000, రు. 1000 నోట్లు చూశారా? 1963 అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాదులో మీ అభిమాన కెనరాబ్యాంకు పవిలియన్ వద్ద చూడండి.

బుధవారం 6-2-63 న 2-30 కు-మ్యూట్నీతో విడుదల
పద్మినీ పిక్చర్స్ వారి
పెంపుడు కూతురు

నిర్మాత, దర్శకుడు
బి ఆర్. పంతులు

సంగీతం
టి. జి. లింగప్ప

ఎస్. టి. రామారావు, హరనాథ్, రేలంగి, రమణారెడ్డి బాలకృష్ణ, లంకనత్యం, దేవిక, రమాదేవి, అరుణశ్రీ, మాలతి

కమల్ హైదరాబాద్ | అలంకార్ నిజాంపేట్ | మార్కండేయ వరంగల్

ఆటల సమయాలు: 2-30, 7-30, 10-30
రోజ్-కరీంనగర్

రంగ స్థలంమీద అనిర్వచనీయమైన
కళా ప్రదర్శనను తిలకించి
ఒక మంచికార్యానికి తోడ్పడండి
నేడు రాత్రి 9 గంటలకు
రామ వన గమన
(వాల్మీకి రామాయణం నుంచి)
రుక్మిణీ అరండేల్ వారి
జగద్విఖ్యాత : కళాక్షేత్ర. మద్రాసువారి
హైదరాబాద్ శిశు సంరక్షణ సంఘం - లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారి ఇరువురి ఆధ్వర్యాన
రవీంద్ర భారతి - హైదరాబాద్‌లో ప్రదర్శిస్తారు.
మేయరు రాణి కుముదినీదేవి, ముఖ్య అతిథిగా విచ్చేస్తారు
రేట్లు : రోజు రు 50, 25, 15, 10 రిజర్వేషనుతో, రు. 5. 3 రిజర్వేషను లేకుండా
టిక్కెట్లు రవీంద్ర భారతి థియేటరువద్ద, ప్రభాత్ టాకీస్‌లోను దొరుకును.

జాతీయ రక్షణనిధి సహాయార్థం
★ "సినిమా తారల ఉత్సవం" ★

విశ్వకళా ఇంపెరియాన్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరరక్షణ - (సాంస్కృతిక కార్యక్రమాలు)- కమిటీ ఆధ్వర్యాన 1963 ఫిబ్రవరి 17వ తేదీ ఆదివారం సా॥ 7 గంటలకు హైదరాబాదులోని ఫతేమైదానంలో నిర్మించబడిన ప్రత్యేక స్టేజీపై యీ ఉత్సవ కార్యక్రమం జరుగుతుంది.

తారలు
దిలీప్‌కుమార్, రాజ్‌కపూర్, రాజేంద్రకుమార్, షమ్మీకపూర్, శశికపూర్, సాధన, శ్యామ, నిమ్మీ.

సంగీతం : పాటలు
సి. రామచంద్ర వాద్యబృందం మహేంద్రకపూర్ గీతాదత్, హేమంత్‌కుమార్.

డ్యాన్సులు
రాగిణీ బృందం; కల్పన, రాణి
తబలా :- అల్లాబక్షీ

వినోది కార్యక్రమం
మహమూద్, జానీవాకర్ అన్వరు, మారుతి, ముక్రి.

నిర్వహణ : డేవిడ్ 88 ప్రొడ్యూసర్ : జైరాజ్

ఈ కార్యక్రమాన్ని భారత ఫిల్ము పరిశ్రమ సమర్పిస్తున్నది.

రిజర్వేషను :- రు 100. రు. 25 ఫతేమైదానంలోని ఉత్సవ కార్యక్రమం ఆఫీసులో సెలవు రోజులలోకూడా దిగువ వేళలలో రిజర్వేషన్ చేయించుకోవచ్చు
మ॥ 11. నుంచి 1 గంటలవరకు. సా॥ 3 నుంచి 5 గంటలవరకు
టెలిఫోన్ నెంబరు - 35995

రు. 10, రు. 5, రు. 3 ల టికెట్లు దిగువ స్థలాలలో లభిస్తాయి

సికిందరాబాదు
తాజ్‌మహల్; క్వాలిటీ; లిడో; బాటా, కింగ్స్‌వే; బొంబాయి హల్వా, మార్కెట్ వీధి; కాథియావార్ స్టోర్సు.

హైదరాబాదు
తాజ్‌మహల్, అబిడ్‌రోడ్; క్వాలిటీ; ప్రిన్స్‌స్టోర్స్; కుటీరపరిశ్రమల ఎంపోరియం; ఎగ్జిబిషన్ గేట్సు; రాయల్ మెడికల్ హాల్, అప్జల్‌గంజ్: ప్రభాత్‌టాకీస్, కాచీగూడ: రవీంద్రభారతి; రిట్జ్‌హోటల్: ఫతేమైదాన్ కార్యాలయం.

మీకు వినోదాన్ని కలిగించడమే కాక తద్వారా మీరు జాతీయ రక్షణ నిధికి విరాళాలు ఇవ్వడానికి అవకాశం కలిగించే మరవలాని కార్యక్రమం.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastri.